Bhavani Publication Trust https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు
The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక

కావలెను
ప్రజాతీర్పు
The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక
The Largest Circulated Telugu Fortnightly
సామాజిక, రాజకీయాలపై అవగాహన ఉన్న ఉత్సహావంతులైన యువకులు జర్నలిస్టులుగా ఎదిగే గొప్ప సదావకాశం..
కేంద్ర, రాష్ట ప్రభుత్వాల గుర్తింపు పొందిన ప్రజాతీర్పు దినపత్రికలో తెలంగాణలోని అన్ని జిల్లాల్లో పని చేయడానికి స్టాఫ్ రిపోర్టర్లు, కంట్రిబ్యూటర్లు, అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్లు, సర్క్యులేషన్ ఇన్‌చార్జిలు కావలెను
వెంటనే కావలెను
• బ్యూరో ఇన్‌చార్జిలు • స్టాఫ్ రిపోర్టర్లు
ఆర్‌సి ఇన్‌చార్జిలు •మండల రిపోర్టర్లు
అనుభవం ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును
ఆసక్తి ఉన్న వారు మీ పూర్తి బయోడేటా ఈ వాట్సాప్ నంబర్‌కు పంపగలరు
8309979541, 9885353018, 9494659622

సంపుటి : 26 | సంచిక : 244 | హైదరాబాద్ | శనివారం 18 జూలై 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు పార్టీ నేతల మధ్య సమన్వయం కుదర్చడంలో విఫలం అవుతున్నారా? రాష్ట్రస్థాయిలో పరిష్కరించాల్సిన విషయం ఢిల్లీ పెద్దల వరకు వెళ్లేందుకు కారణం అవుతున్నారా? అందుకే ఆయనను మార్చి బలమైన నాయకుడికి పీసీసీ పగ్గాలు అప్పగించాలని ఢిల్లీ పెద్దలు భావిస్తున్నారా అన్న చర్చ జోరుగా సాగుతోంది. వాస్తవానికి కాంగ్రెస్ పార్టీ అంటేనే ఎప్పుడూ జూనియర్లు, సీనియర్ల మధ్య లొల్లి ఉంటుంది. గల్లీ నాయకుడు కూడా నేనే సుప్రీం అంటుంటారు. ఎవరూ ఎవరి మాట వినరు.

# పీసీసీ అధ్యక్షుడి మార్పు!

## నేతల్లో సమన్వయ లోపం.. చక్కదిద్దలేకపోతున్న పీసీసీ

### పార్టీని గాడిలో పెట్టడంలో విఫలం.. ప్రతీ చిన్న విషయానికి ఢిల్లీ వైపు చూపు

### ప్రభుత్వంలో అన్ని తానై నడిపిస్తున్న రేవంత్



(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

ఇక్కడ పీసీసీ అధ్యక్షుడిగా పని చేయడం అంటే కత్తిమీద సామే. ప్రస్తుత పరిస్థితుల్లో అది ఇంకా జఠిలంగా మారింది. ఈ క్రమంలో పాలనలో బిజీగా ఉన్న సీఎం రేవంత్ రెడ్డికి అండగా ఉంటూ, ఇటు పార్టీని క్రమశిక్షణతో నడపగలిగే ఒక సీనియర్, అందరికీ ఆమోదయోగ్యుడైన నేతకు పీసీసీ చీఫ్ పదవి అప్పగించాలని హైకమాండ్ యోచిస్తున్నట్లు తెలుస్తోంది.

**అధిష్ఠానానికి తలనొప్పిగా నేతల తీరు..**

ఇటీవల చోటుచేసుకుంటున్న పరిణామాలు కాంగ్రెస్ అధిష్టానానికి తీవ్ర తలనొప్పిగా మారాయి. ముఖ్యంగా యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయ బోర్డు నియామక ప్రక్రియ పార్టీలో పెద్ద దుమారమే రేపింది. ఈ బోర్డు నియామకంలో తమకు సరైన ప్రాధాన్యత దక్కలేదని, జూనియర్లకు పదవులు కట్టబెట్టారని పార్టీ కోసం ఎప్పటి నుంచో నమ్ముకుని ఉన్న సీనియర్ నేతలు తీవ్ర అసంతృప్తికి గురయ్యారు. తాము ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాల్లో తమకు తెలియకుండానే నియామకాలు జరగడంపై వారు బహిరంగంగానే తమ అసంతృప్తిని వ్యక్తపరుస్తున్నారు. ఈ వివాదం సద్దుమణగక ముందే, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడి వ్యవహారం పార్టీని మరింత రక్షణలో పడేసింది. ఒక కీలకమైన బీసీ నేతను ఉద్దేశించి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర కలకలం సృష్టించాయి. సామాజిక సమీకరణాలు అత్యంత ప్రాధాన్యత కలిగిన తెలంగాణ వంటి రాష్ట్రంలో, బలమైన బీసీ వర్గానికి చెందిన నేతపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం కాంగ్రెస్ సాంప్రదాయానికి విరుద్ధమని సొంత పార్టీ నేతలే మండిపడుతున్నారు. ఈ వ్యవహారం పార్టీ ప్రతిష్టను దెబ్బతీయడమే కాకుండా, అంతర్గత కుల సమీకరణాల ఘర్షణకు దారితీస్తోంది తుంగతుర్తి నియోజకవర్గానికి సంబంధించిన స్థానిక పంచాయతీ

- మిగతా 2వ పేజీలో



## హాస్టళ్లు, పీజీల్లో మహిళల

# భద్రతకు భరోసా!

### ప్రాజెక్ట్ సేఫ్ స్టేకు శ్రీకారం.. హాస్టళ్లు, పీజీల నమోదు ఇక తప్పనిసరి

### యాజమాన్యాలతో భేటీ అయిన హైదరాబాద్ సీపీ, జీహెచ్ఎంసీ కమిషనర్





2లో

ఉద్యోగాలు, ఉన్నత చదువుల కోసం నగరానికి వచ్చే మహిళలు, విద్యార్థినుల భద్రతకు అత్యంత ప్రాధాన్యమిస్తూ హైదరాబాద్ సిటీ పోలీస్ కీలక అడుగు వేసింది. వారికి మరింత సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడమే ధ్యేయంగా హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్, యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సంస్థలతో కలిసి సంయుక్తంగా ప్రాజెక్ట్ సేఫ్ స్టే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా మొదటి దశ కింద రూపొందించిన సురక్ష నివాస్ 1.౦ మార్గదర్శకాల బ్రోచర్‌ను బంజారాహిల్స్ లోని టీజీఐసీసీసీ ఆడిటోరియంలో శుక్రవారం హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ సంయుక్తంగా ఆవిష్కరించారు.

# ధరణిని 'సెట్' చేద్దాం



## సమగ్ర విచారణ బృందం ఏర్పాటుకు మంత్రివర్గం నిర్ణయం

- ధరణి పోర్టల్ అమల్లోకి వచ్చిన రోజునుంచి ఈరోజు వరకు జరిగిన భూ లావాదేవీల పరిశీలన
- అక్రమాలు తేలితే కఠిన చర్యలకు తీర్మానం.. మంత్రివర్గ నిర్ణయాలు మంత్రి పొంగులేటి వెల్లడి
- ఫోరెన్సిక్ ఆడిట్‌లో 10 వేలకు పైగా అనుమానాస్పద లావాదేవీలు వెలుగులోకి
- పాత సాఫ్ట్‌వేర్‌లో లోపాలతో భూభారతి వచ్చాక కూడా అవకతవకలు
- అన్నిటిపైనా 'సెట్' బృందం దృష్టి పెడుతుంది.. ఎల్‌నినోపై అప్రమత్తం కావలసిందే..
- శాస్త్రవేత్తల సూచనలు పాటించాలి.. తాగునీటిపై కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలి: పొంగులేటి



## నేడు సరూర్‌నగర్‌లో


# బీఆర్ఎస్ భారీ సభ

### యువ సంగ్రామ సదస్సుకు రంగం సిద్ధం

- హైకోర్టు ఆదేశాలతో సభకు లైన్‌క్లియర్
- ముందుగానే దరఖాస్తు చేసుకున్నా అనుమతికి జాప్యమెందుకని పోలీసులకు హైకోర్టు ప్రశ్న
- సభకు హాజరుకానున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, జూలై 17: బీఆర్ఎస్ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న 'యువ సంగ్రామ సదస్సు'కు ఏర్పాటు పూర్తయ్యాయి. హైద రాబాద్‌లోని సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో శనివారం ఈ సభ

- మిగతా 2వ పేజీలో



# మళ్లీ కోవిడ్!

### ఏపీలో నలుగురు మృతి, 13 యాక్టివ్ కేసులతో కలకలం

### దేశవ్యాప్తంగా 340కిపైగా కొత్త కేసులు నమోదు

హైదరాబాద్: దేశంలో మళ్లీ కోవిడ్ వ్యాప్తి వార్తలు కలకలం సృష్టిస్తున్నాయి. జూలై 1 నుంచి దేశవ్యాప్తంగా 340కిపైగా కొత్త కేసులు నమోదయ్యాయి. ఏపీలో జూన్ 26 నుంచి శుక్రవారం వరకు నలుగురు కోవిడ్‌తో మృతిచెందగా మొత్తం13 కోవిడ్ యాక్టివ్ కేసులు రికార్డయ్యాయి. అయితే కోవిడ్ బారినపడిన రోగులంతా స్వల్ప లక్షణాలతో హోమ్ ఐసోలేషన్‌లోనే కోలుకుంటున్నారని.. తీవ్రమైన దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నందునే ఏపీలో నలుగురు రోగులు మృతిచెందారని వైద్యులు నిర్ధారించారు. తాజా కేసులు కొత్త కోవిడ్ వేవ్‌కు లేదా మహమ్మారి విజృంభణకు సూచికలు కాదని వైద్య నిపుణులు స్పష్టం చేస్తున్నారు. వ్యాధి నిరోధక శక్తి తగ్గడం, వైరస్‌లో స్వల్ప మార్పులు (మ్యుటేషన్లు) జరగడం వల్ల

- మిగతా 2వ పేజీలో



2లో

## సంక్షోభాలను

# తిప్పికొట్టాం

- ఆవిరి యంత్రం నుంచి హైడ్రోజన్ దాకా చేరుకున్నాం
- దేశంలోనే తొలిసారి హైడ్రోజన్ రైలు: ప్రధాని మోదీ

# అమెరికా పరస్పర దాడులు తీవ్రతరం

- చాబహార్ పోర్ట్‌పై అమెరికా దాడి, కంట్రోల్ టవర్ ధ్వంసం
- ఖతార్, కువైట్, బహ్రెయిన్‌లపై విరుచుకుపడుతున్న ఇరాన్
- జోర్డాన్‌లోని అమెరికా యుద్ధ విమానాలపై దాడులు చేశామన్న ఐఆర్జీసీ
- 24 గంటల్లో హోర్ముజ్ నుంచి ప్రయాణించింది మూడు నౌకలే
- అమెరికా సైనికులను ఊచకోత కోస్తాం ఇరాన్ ఎంపీ బెహ్నామ్ వార్నింగ్

టెహ్రాన్, జూలై 17: పశ్చిమాసియాలో అమెరికా మధ్య యుద్ధంతో పరిస్థితులు మరింత ఆందోళనకరంగా మారుతున్నాయి. రెండు దేశాల పరస్పర దాడులతో ఆ ప్రాంతం భగ్గుమంటోంది. ఇరాన్‌లోని పౌర మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకొని అమెరికా దాడులను వా

- మిగతా 2వ పేజీలో

# పీసీసీ అధ్యక్షుడి మార్పు!

(మొదటి పేజీ తరువాయి)

ఏకంగా పార్టీ రాష్ట్ర కార్యాలయమైన గాంధీభవన్‌కే చేరింది. స్థానిక నేతల మధ్య ఉన్న విభేదాలు, ఆధిపత్య పోరు కారణంగా గాంధీభవన్ వేదికగా ఇరువర్గాలు గందరగోళానికి దిగడం, వాగ్వాదానికి దారితీయడం మీడియాలో హాట్ టాపిక్ అయింది. దీనికి తోడు సీనియర్ నేత కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వైఖరి, ఆయన అనుసరిస్తున్న సొంత లైన్ పార్టీకి నిరంతరం సవాల్‌గా మారుతూనే ఉంది. నియోజకవర్గాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు, పాత కాంగ్రెస్ శ్రేణుల మధ్య సరైన సమన్వయం కుదరకపోవడంతో కార్యకర్తలు అయోమయానికి గురవుతున్నారు.

### నాయకత్వలోపమే..

పార్టీలో జరుగుతున్న ఈ రచ్చకు పీసీసీ నాయకత్వం సరిగ్గా వ్యవహరించకపోవడమే అన్న ప్రచారం జరుగుతోంది. పార్టీలో వస్తున్నా సమస్యలను ప్రాథమిక దశలోనే పరిష్కరించడంలో, నేతల మధ్య రాజీ కుదర్చడంలో పీసీసీ చీఫ్ సామర్థ్యం సరిపోవడం లేదంటూ సీనియర్లు భావిస్తున్నారు. సమస్యల తీవ్రతపై నివేదికలు సిద్ధం చేసి, రాష్ట్ర స్థాయిలోనే సెటిల్ చేయాల్సింది పోయి.. ప్రతి చిన్న విషయానికి ఢిల్లీ వైపు చూడటంపై అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఈ క్రమంలోనే పీసీసీ చీఫ్ పనితీరుపై అసంతృప్తిగా ఉన్న పలువురు సీనియర్ నేతలు నేరుగా ఏఐసీసీ హైకమాండ్‌కు లిఖితపూర్వక ఫిర్యాదులు పంపినట్లు సమాచారం.

# అమెరికా పరస్పర దాడులు తీవ్రతరం

(మొదటి పేజీ తరువాయి)

కొనసాగిస్తుంది. దీంతో నగరాల్లోని ఒక్కొక్కటిగా కీలక మార్గాలు మూసుకుపోతున్నాయి. దక్షిణ ప్రాంతంలోని అహ్వాజ్, ఖేష్మ్, దాష్తి, సిరిక్, బందర్ ఈ లెంగే, బందర్ అబ్బాస్‌లో అమెరికా బాంబుల వర్షం కురిపించింది. రోడ్డు, రైల్వే, ఏయిర్‌పోర్ట్ లాంటి కీలక రవాణాలపై అమెరికా దాడులతో నగరంలో తీవ్ర విద్యుత్ అంతరాయం ఏర్పడింది. అమెరికా ఒప్పందం ముగిశాక గత ఏడు రోజుల్లో అమెరికా చేసిన దాడుల్లో ఇరాన్‌లో 38 మంది మృతి చెందగా, 400మందికి పైగా గాయపడ్డారని అధికారులు ప్రకటించారు. మరోవైపు భారత్‌కు అత్యంత కీలకమైన చాబహార్ మారిటైమ్ కంట్రోల్ టవర్‌పై అమెరికా దాడికి పాల్పడింది. ఇందుకు సంబంధించిన ఫోటోలను అమెరికా రక్షణ శాఖ మంత్రి పీట్ హెగ్సెత్ ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. ఈ మార్గం భారత్ నుంచి అఫ్గానిస్తాన్, మధ్య ఆసియా దేశాలకు అత్యంత కీలకమైంది. ఈ దాడులను అమెరికా సెంట్రల్ కమాండ్ ధృవీకరించింది. అమెరికా చేస్తున్న దాడులకు ప్రతీకారంగా ఇరాన్ ఖతార్, బహ్రెయి న్‌లపై డ్రోన్‌లతో విరుచుకుపడుతుంది. జోర్డాన్‌లోని అమెరికన్ రీ ఫ్యూయలింగ్, యుద్ధ విమానాలను ధ్వంసం చేసినట్లు ఇరాన్ వెల్లడించింది. తమ దేశంపై అమెరికా చేసిన దాడుల్లో గత మూడు రోజుల్లో 8 మంది ప్రాణాలు కోల్పోయారని, ఇందుకు ప్రతీకారంగానే యుద్ధ విమానాలను ధ్వంసం చేశామని ప్రకటించింది. జోర్డాన్ ప్రజలు అమెరికన్ల ప్రయోజనాలకు వ్యతిరేకంగా పోరాడాలని ఐఆర్జీసీ పిలుపునిచ్చింది. సిరియాలోని అమెరికా స్థావరంపై కూడా దాడి చేసినట్లు ఇరాన్ ప్రకటించింది. అమెరికా పరస్పర దాడులతో పశ్చిమా సియాలో ఉద్రిక్తతలు మరింత ముదురుతున్నాయి. హోర్ముజ్ జలసంధిలో నౌకల రవాణాకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. గత వారం రోజుల్లో ఈ మార్గంలో కేవలం 13 నౌకలు మాత్రమే ప్రయాణించగా, నేడు కేవలం మూడు నౌకలు మాత్రమే ప్రయాణించడం పరిస్థితి తీవ్రతకి అద్దం పడుతుందని షిప్పింగ్ డేటా వెల్లడించింది. ఒమన్ తీరానికి 19 నాటికన్ మైళ్ల దూరంలో ఓ ట్యాంకర్‌పై దాడి జరిగినట్లు యూకే మారిటైమ్ ట్రేడ్ ఆపరేషన్స్ ఏజెన్సీ వెల్లడించింది. గుర్తుతెలియని క్షిపణి నౌకను తాకిందని పేర్కొంది. నౌకలోని సిబ్బంది సురక్షితంగా ఉన్నట్లు తెలుస్తుంది. అమెరికా సైనికులను ఊచకోత కోస్తామని ఇరాన్ ఎంపీ బెహ్నమ్ సయిదీ హెచ్చరించారు. అమెరికా ఇరాన్ విద్యుత్ మౌలిక సదుపాయాలపై దాడిచేస్తే, బాబ్ అల్–మండేబ్ జలసంధిని మూసివేయడానికి సిద్ధంగా ఉండాలని ఇరాన్ యెమెన్లోని హౌతీ తిరుగుబాటుదారులను హెచ్చరించింది. హోర్ముజ్ జలసంధిని బలవంతంగా తిరిగి తెరవాలని అనుకుంటే ట్రంప్ కల ఆయనతోపాటే సమాధి అవుతుందని ఖోమ్‌కు చెందిన ఇమామ్ మహమ్మద్ సయిదీ హెచ్చరించారు. అమెరికా దాడులు నిలిపివేస్తేనే జల సంధిని తెరుస్తామనిపేర్కొన్నారు. కాగా కువైట్‌లోని అనేక ప్రాంతా ల్లో ఇరాన్ దాడులు చేస్తుందని దీంతో విద్యుత్ ఉత్పాదక ప్లాంట్లు దెబ్బతిన్నాయని కువైట్ ఆరోపించింది.

# మళ్లీ కోవిడ్!

(మొదటి పేజీ తరువాయి)

అక్కడక్కడా క్లస్టర్లుగా మాత్రమే ఈ కేసులు నమోదవుతున్నాయని వైద్య శాఖ వెల్లడించింది. అయితే ఈ కేసులు వేగంగా వ్యాపించే ఒమిక్రాన్ సబ్‌--వేరియంట్ వల్ల వచ్చి ఉంటాయనే అనుమానంతో అధికారులు నమూనాలను జీనోమ్ సీక్వెన్సింగ్‌కు పంపారు. ప్రస్తుత పరిస్థితుల వల్ల ప్రజారోగ్యానికి ఎలాంటి ప్రమాదం లేదని వైద్య నిపుణులు, అధికారులు స్పష్టం చేస్తున్నారు. అందరికీ వ్యాక్సినేషన్ ద్వారా రోగనిరోధక శక్తి పెరగడం వల్ల తీవ్రమైన ప్రమాదం తప్పిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అదే సమయంలో దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు, ప్రాణాంతక వ్యాధులతో బాధపడుతున్న వారు మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. దగ్గు, జ్వరం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు ఉంటే తప్పనిసరిగా మాస్క్ ధరించాలని.. చేతులను శుభ్రంగా కడుక్కోవడం, పరిసరాల పరిశుభ్రత పాటించడం ఉత్తమమని చెబుతున్నారు.

### తెలంగాణలో కోవిడ్ వ్యాప్తి లేదు

తాజా పరిణామాలపై తెలంగాణ వైద్య, ఆరోగ్య శాఖ స్పందించింది. రాష్ట్రంలో కోవిడ్ వ్యాప్తి చెందుతున్నట్లు ఎలాంటి అధికారిక హెచ్చరికలు లేవని అధికారులు స్పష్టం చేశారు. ప్రజలు భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదన్నారు. ప్రస్తుతం వర్షాకాలం కావడం వల్ల తెలంగాణలో వైరల్ జ్వరాలు, ఫ్లూ, దగ్గు, జలుబు వంటి సాధారణ సీజనల్ వ్యాధులే నమోదవుతున్నాయని వైద్యులు వెల్లడించారు. వైరల్ ఇన్ఫెక్షన్ కేసుల్లోనూ కోవిడ్ లక్షణాలు ఉంటాయి కాబట్టి సీజనల్ రెస్పిరేటరీ సంబంధిత సమస్యలతో బాధపడేవారు తగిన జాగ్రత్తలు పాటించాలి. ఇన్‌ఫ్లుయెంజా వైరస్ లక్షణాలు తీవ్రమై శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఎదురైతే వైద్యులను సంప్రదించాలి. దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలున్న వారు మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రస్తుత పరిస్థితుల్లో కోవిడ్‌పై ఎక్కువగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.

**- డాక్టర్ హరికిషన్ గోనుగుంట్ల,**
**చీఫ్ ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్ట్, యశోద హాస్పిటల్స్**

# నేడు సరూర్‌నగర్‌లో బీఆర్ఎస్ భారీ సభ

(మొదటి పేజీ తరువాయి)

జరగనుంది. ఈ సభతో నిరుద్యోగులు, విద్యార్థులు, యువత సమస్యలను ప్రధాన అజెండాగా కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటానికి శ్రీకారం చుట్టాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. యువ సంగ్రామ సదస్సుకు తొలుత పోలీసులు అనుమతి నిరాకరించడంతో బీఆర్ఎస్ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించింది. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు.. శాంతియుతంగా సభ నిర్వహించుకోవాలని, రహదారుల దిగ్బంధం చేయరాదని, రెచ్చగొట్టే ప్రసంగాలు ఉండకూడదనే షరతులతో అనుమతి మంజూరు చేసింది. 17 రోజుల క్రితమే దరఖాస్తు చేసినప్పటికీ ముందుగానే నిర్ణయం ఎందుకు తీసుకోలేదని పోలీసులను న్యాయస్థానం ప్రశ్నించింది. హైకోర్టు అనుమతితో సభకు ఉన్న అనిశ్చితి తొలగిపోవడంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. ఈ సభకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగులు, విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొనేలా పార్టీ ఏర్పాట్లు చేసింది. సభ విజయవంతం కోసం జిల్లా స్థాయిలో నాయకులు ఇప్పటికే విస్తృతంగా సమీకరణ చేపట్టారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇదే సరూర్‌నగర్ వేదికగా ప్రకటించిన 'యూత్ డిక్లరేషన్'లోని హామీలను అమలుచేయడంలో ప్రభుత్వం విఫలమైందని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. నిరుద్యోగ భృతి, జాబ్ క్యాలెండర్, ఉద్యోగాల భర్తీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, యువతకు ఇచ్చిన ఇతర హామీల అమలును డిమాండ్ చేస్తూ ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు పార్టీ నేతలు తెలిపారు.

# హాస్టళ్లు, పీజీల్లో మహిళల భద్రతకు భరోసా!

**(ప్రజాతీర్పు ప్రతినిధి, రంగారెడ్డి జిల్లా)**

అనంతరం కమిషనరేట్ పరిధిలోని హాస్టళ్లు, పీజీల నిర్వహణ, మహిళా భద్రతపై ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో వారు పాల్గొని నిర్వాహకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సీపీ వీసీ సజ్జనర్ మాట్లాడుతూ.. నగర పరిధిలోని ప్రతి మహిళా హాస్టల్, పీజీ నిర్వాహకులు తమ పరిధిలోని పోలీస్ స్టేషన్‌లో తప్పనిసరిగా పేరు నమోదు చేసుకోవాలని స్పష్టం చేశారు. మహిళల భద్రతను మరింత పటిష్ఠం చేసేందుకు నూతనంగా అమల్లోకి తెచ్చిన రిజిస్ట్రేషన్ అండ్ రెగ్యులేటరీ ఫ్రేమ్‌వర్క్ కింద నిర్దేశిత ఫామ్–ఏ ను పూర్తి చేసి స్థానిక పోలీసులకు సమర్పించాలన్నారు. వసతి గృహాల్లో భద్రతా ప్రమాణాలపై తాము నిర్వహించిన సర్వేలో కొన్ని లోపాలు వెలుగు చూశాయని తెలిపారు. మొత్తం 10 ప్రత్యేక బృందాలతో నగర పరిధిలోని 447 మహిళా హాస్టళ్లలో క్షేత్రస్థాయి పరిశీలన జరపగా.. దాదాపు 97.5 శాతం హాస్టళ్లలో సీసీటీవీ కెమెరాలు ఉన్నప్పటికీ, కేవలం 43 శాతం వసతి గృహాలకు మాత్రమే సరైన కాంపౌండ్ వాల్స్ ఉన్నట్లు తేలిందన్నారు. అలాగే అత్యంత కీలకమైన అగ్నిమాపక పరికరాలు కేవలం 38.9 శాతం హాస్టళ్లలోనే అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఈ విభాగాల్లో తక్షణమే మార్పులు రావాల్సిన అవసరం ఉందని, భద్రతా లోపాలను సవరించడమే లక్ష్యంగా ఈ నూతన విధానాన్ని ప్రవేశపెట్టామని పేర్కొన్నారు. ఈ నియమ నిబంధనలు హాస్టల్ యాజమాన్యాలను ఇబ్బంది పెట్టడానికి లేదా అదనపు ఆంక్షలు విధించడానికి ఉద్దేశించినవి కావని, కనీస భద్రతా ప్రమాణాలను నెలకొల్పి మహిళలకు జవాబుదారీతనంతో కూడిన రక్షణ కల్పించడమే పోలీసుల ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. త్వరలోనే హాస్టళ్లలో మహిళా భద్రతకై ఒక ప్రత్యేక మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తీసుకువస్తామని, భవిష్యత్తులోనూ పోలీసులు వసతి గృహాలను నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్వాహకులకు తగిన మార్గదర్శకత్వం అందిస్తారని వెల్లడించారు. జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ మాట్లాడుతూ... హాస్టళ్ల నిర్వాహకులు చట్టపరమైన నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ నివాసితులకు సురక్షితమైన వాతావరణాన్ని కల్పించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. నివాస ప్రాంతాల్లో ఒకటి లేదా రెండు అపార్ట్‌మెంట్‌లను అద్దెకు ఇవ్వడం వ్యక్తిగత అద్దె (టెనెన్సీ) పరిధిలోకి వస్తుందని, కానీ పెద్ద ఎత్తున భవనాలను సమూహంగా తీసుకుని హాస్టల్ రూపంలో నడపడం కచ్చితంగా 'వ్యాపారం' (ట్రేడ్) కిందికే వస్తుందని ఆయన తేల్చిచెప్పారు. ఈ నేపథ్యంలో నిర్వాహకులందరూ వెంటనే మున్సిపల్ ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని, దీని ఆధారంగానే అగ్నిమాపక భద్రతతో పాటు మిగిలిన భద్రతా ప్రమాణాల అమలు సాధ్యమవుతుందని పేర్కొన్నారు. హాస్టళ్లలో భోజనం, వసతి సదుపాయాలు కల్పించే వారు చట్టప్రకారం కచ్చితంగా 'ఎఫ్ఎస్ఎస్ఏఐ' లైసెన్స్ కలిగి ఉండాలని, లేనిపక్షంలో వాటిని అనధికారిక వసతి గృహాలుగానే పరిగణిస్తామని హెచ్చరించారు. పోలీస్ నిబంధనల ప్రకారం హాస్టల్‌కు వచ్చే, వెళ్లే వారి పూర్తి వివరాలతో కూడిన పక్కా రిజిస్ట్రేషన్ల నిర్వహణ తప్పనిసరి అని పేర్కొన్నారు. హాస్టళ్లలో పనిచేసే సేవకులు, క్లీనర్లు, ఇతర సేవా సిబ్బంది అందరికీ కచ్చితంగా సెక్యూరిటీ చెకప్ నిర్వహించాల్సిన బాధ్యత యాజమాన్యాలదేనని స్పష్టం చేశారు. వసతి గృహాల్లో కేవలం సీసీటీవీ కెమెరాల సంఖ్య పెంచడం ముఖ్యం కాదని, అవి ఎంత సమర్థంగా పనిచేస్తున్నాయనేదే ప్రధానమని అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా ఉమ్మడి ప్రాంతాల్లో (కామన్ ఏరియాస్) అమర్చిన కెమెరాలను ఎప్పటికప్పుడు సరిచూసుకుంటూ, అవి నిరంతరాయంగా రికార్డు అయ్యేలా చూసుకోవాలని నిర్వాహకులకు పిలుపునిచ్చారు. హైదరాబాద్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ టి. వెంకన్న మాట్లాడుతూ... హాస్టళ్లలో అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన అత్యవసర రక్షణ చర్యలను వివరించారు. భవనం ఎన్ని అంతస్తులు ఉన్నప్పటికీ అత్యవసర సమయాల్లో నివాసితులు సురక్షితంగా బయటపడటానికి కచ్చితంగా రెండవ మెట్ల మార్గం ఉండాలని స్పష్టం చేశారు. ప్రతి అంతస్తులోనూ, ప్రతి గదిలోనూ కనీసం రెండు కేజీల సామర్థ్యం గల చిన్నపాటి ఫైర్ ఎక్స్‌టింగిషర్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. భవనం పైభాగంలో ఉండే వాటర్ ట్యాంక్‌కు చిన్న మోటారును అనుసంధానించి హోస్ రీల్ సిస్టమ్ ఏర్పాటు చేసుకుంటే ప్రమాదం జరిగిన ప్రాథమిక దశలోనే మంటలను అదుపు చేయవచ్చన్నారు. హాస్టళ్లలో నివసించే వారి ఆరోగ్య పరిరక్షణకు నాణ్యమైన ఆహార సరఫరా ఎంతో కీలకమని అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ పి. మూర్తి పేర్కొన్నారు. వంటగది పరిసరాలను అత్యంత పరిశుభ్రంగా ఉంచుకోవాలని, బొద్దింకలు, ఇతర కీటకాలు లేకుండా క్రమం తప్పకుండా పెస్ట్ కంట్రోల్ చేయించుకోవాలని సూచించారు. ఆహార నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని, నిబంధనలు ఉల్లంఘిస్తే ఆహార నమూనాలను సేకరించి అన్‌సేఫ్, సబ్‌స్టాండర్డ్, మిస్‌బ్రాండెడ్ కేటగిరీల కింద క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు భారీ జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. హెచ్‌సీఎస్సీ సెక్రటరీ జనరల్ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ... నగరంలో హాస్టళ్ల నిర్వహణ వ్యాపారం కాదని, ఒక బాధ్యతాయుతమైన సేవ అని అన్నారు. వసతి గృహాల్లో భద్రతా ప్రమాణాలను పెంచి, ఆన్‌లైన్ సేఫ్టీ రేటింగ్స్ సాధించడం ద్వారా నిర్వాహకుల బ్రాండ్ విలువ పెరుగుతుందని, తద్వారా భవిష్యత్తులో మరింత క్రెడిబిలిటీ పెరుగుతుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్ పి.ఉదయ్ కుమార్, ఐఏఎస్, అదనపు సీపీ(క్రైమ్స్) శ్రీనివాసులు, ఐపీఎస్, అదనపు సీపీ(లా అండ్ ఆర్డర్–సౌత్ రేంజ్) తఫ్సీర్ ఇక్బాల్, ఐపీఎస్, అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ మూర్తి, డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ వెంకన్న, డీసీపీలు హెచ్‌సీఎస్సీ సెక్రటరీ జనరల్ శ్రీ శేఖర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ ఖ్యాతి నరవణే, డీసీపీలు రక్షిత కృష్ణమూర్తి, ఐపీఎస్, శిల్పవల్లి, ఐపీఎస్, చైతన్యకుమార్, ఐపీఎస్, రమణారెడ్డి, డాక్టర్ లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

# ధరణిని 'సెట్' చేద్దాం

## మంత్రివర్గ నిర్ణయాలు వెల్లడించిన మంత్రి పొంగులేటి

హైదరాబాద్: ధరణి పోర్టల్ అమల్లోకి వచ్చిన రోజు నుంచి ఈరోజు వరకు జరిగిన భూ లావాదేవీలు, రికార్డుల మార్పులు, భూముల బదలాయింపులు, అక్రమాల ఆరోపణలపై సమగ్ర విచారణ కోసం ప్రత్యేక విచారణ బృందాన్ని (ఎస్ఈటీ) ఏర్పాటు చేయాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. 2020 అక్టోబర్ 29 నుంచి అమల్లోకి వచ్చిన ధరణి, భూభారతి పోర్టల్‌లో జరిగిన అన్ని అనుమానాస్పద లావాదేవీలను లోతుగా పరిశీలించి, అక్రమాలు జరిగినట్లు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని తీర్మానించింది. శుక్రవారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర 36వ మంత్రివర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను రెవెన్యూ, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి.. మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌లతో కలిసి మీడియాకు వెల్లడించారు.

### ఫోరెన్సిక్ ఆడిట్‌లో వెలుగులోకి..

'ధరణి పోర్టల్ అమలులోకి వచ్చిన 2020 నుంచి ఇప్పటి వరకు జరిగిన అక్రమాలపై ఫోరెన్సిక్ ఆడిట్ చేయాలని వచ్చిన సూచనల మేరకు కేరళకు చెందిన ఓ సంస్థకు ఆడిట్ పనులు అప్పగించాం. ముందుగా సిద్దిపేట, మెదక్ జిల్లాల్లో ప్రారంభించి రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన లావాదేవీలపై ఆడిట్ చేస్తే దాదాపు 10 వేలకు పైగా అనుమానాస్పద లావాదేవీలు వెలుగులోకి వచ్చాయి. వీటన్నింటిపైనా విచారణ జరిపేందుకు ప్రత్యేక విచారణ బృందం ఏర్పాటు చేస్తాం. ఆ బృందం మొత్తం ఆరేళ్లలో జరిగిన అక్రమాలను సమగ్రంగా విచారిస్తుంది. ధరణి కోసం టెండర్లు పిలిచిన దగ్గరి నుంచి ఇప్పటి భూభారతి వరకు విచారణ జరుపుతుంది. భూముల రిజిస్ట్రేషన్లు, రికార్డుల మార్పులు, వ్యవసాయ భూములు, అసైన్డ్ భూములు, ప్రభుత్వ భూముల బదలాయింపులు, డిజిటల్ రికార్డులు, లాగిన్ వివరాలు, అధికారులు ఇచ్చిన అనుమతులు, భూముల వర్గీకరణలో చేసిన మార్పులు, లబ్ధిదారుల వివరాలు తదితర అంశాలన్నింటినీ విచారణ పరిధిలోకి తీసుకుంటారు. ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యతలు చేపట్టిన ఐఎల్ అండ్ ఎఫ్ఎస్ సంస్థ పాత్రతో పాటు, టెండర్ల ప్రక్రియ, పోర్టల్ రూపకల్పన, కాంట్రాక్టు కేటాయింపు, సిస్టమ్ ఆర్కిటెక్చర్, డేటా భద్రతలో లోపాలు, సాఫ్ట్‌వేర్ రూపకల్పనలో జరిగిన తప్పిదాలపైనా ఎస్ఈటీ దృష్టి పెడుతుంది. ధరణిలోని లోపాలను సవరించి భూభారతి వ్యవస్థను ప్రభుత్వం అమల్లోకి తెచ్చినప్పటికీ, పాత సాఫ్ట్‌వేర్‌లోని లోపాల వల్ల ఇప్పటికీ అవకతవకలు బయటపడుతున్నాయి. ఈ వ్యవహారంలో ఎవరెవరు ఉన్నారో, ఎందుకు చేశారనే అంశాలను విచారించడంతో పాటు బాధ్యులు ఎంతటి వారైనా ఉపేక్షించం. చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం..' అని మంత్రి చెప్పారు.

### వర్షాభావ పరిస్థితులపై కేంద్రానికి లేఖ

'రాష్ట్రంలో నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావంపై కేంద్ర ప్రభుత్వానికి సమగ్ర నివేదికతో కూడిన లేఖ పంపాలని నిర్ణయించాం. రాష్ట్రంలో సాధారణ వర్షపాతం కంటే 30 నుంచి 35 శాతం తక్కువ వర్షపాతం నమోదైంది. వ్యవసాయం, పశుసంవర్ధక రంగం, తాగు, సాగునీరు, గ్రామీణ ఉపాధి, విద్యుత్ రంగాలపై పడుతున్న ప్రభావాన్ని కేబినెట్‌లో సుదీర్ఘంగా చర్చించాం. ఈ నెల 20న ఉమ్మడి జిల్లాల వారీగా ఇన్‌చార్జి మంత్రులు, ఆ జిల్లాకు కేటాయించిన సీనియర్ ఐఏఎస్ అధికారితో కలిసి ఆ జిల్లా ప్రజాప్రతినిధులు, శాస్త్రవేత్తలతో ప్రత్యేక సమీక్ష సమావేశాలు నిర్వహిస్తారు. సమీక్ష తరువాత ప్రతి జిల్లాకు ఒక నివేదిక రూపొందిస్తారు. ఆ నివేదికలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పరిశీలించి సమీక్షించిన తర్వాత కరువు పరిస్థితులను కేంద్రానికి వివరిస్తాం. క్షేత్రస్థాయి పరిస్థితులను అంచనా వేయడానికి కేంద్ర బృందాన్ని పంపాలని, ఎల్‌నినో కంటింజెన్సీ ప్రణాళికల అమలుకు ప్రత్యేక ఆర్థిక సహాయం అందించాలని కోరతాం. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్ని శాఖలు ముందస్తు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు.

### నిరంతర విద్యుత్ సరఫరా

రాష్ట్రంలో ఎక్కడా తాగునీటి సమస్య రాకుండా జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని, ప్రజల ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని నిర్ణయించాం. ఒక్క నిమిషం కూడా విద్యుత్ కోత లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా అవసరమైన విద్యుత్‌ను ఉత్పత్తి చేయడంతో పాటు అవసరమైతే కొనుగోలు చేయాలని అధికారులకు సూచించాం. ప్రాజెక్టుల్లో అందుబాటులో ఉన్న నీటిని తాగునీటి అవసరాలకు ప్రాధాన్యంగా కేటాయించాలని కూడా నిర్ణయించాం. అధిక నీరు అవసరమయ్యే పంటలకు బదులుగా తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి పంటలను సాగు చేయాలని రైతులకు విజ్ఞప్తి చేస్తున్నాం. రాష్ట్ర ప్రణాళిక మండలి ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి ఆధ్వర్యంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు, నిపుణులతో ప్రత్యేక అధ్యయన నివేదిక రూపొందించాలని కేబినెట్ నిర్ణయించింది. ఉమ్మడి పది జిల్లాల్లో రైతులు చేపట్టాల్సిన పంటల మార్పు, పశువుల సంరక్షణ, నీటి వినియోగం, ప్రత్యామ్నాయ వ్యవసాయ విధానాలపై శాస్త్రవేత్తలతో కలిసి పర్యటించి, జిల్లాల వారీగా నివేదిక రూపొందించి తదనుగుణంగా శాస్త్రీయ మార్గదర్శకాలు సిద్ధం చేస్తారు. అలాగే శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులతో రాష్ట్రవ్యాప్తంగా అవగాహన సదస్సులు నిర్వహించి రైతులకు ఎల్‌నినో ప్రభావం, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించాలని నిర్ణయించాం..' అని పొంగులేటి తెలిపారు.

### పంచాయతీల నిధుల నిర్వహణలో మార్పు

'గ్రామ పంచాయతీల సొంత నిధుల నిర్వహణలో కీలక మార్పునకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రస్తుతం గ్రామ పంచాయతీలు వసూలు చేసే పన్నులు, ఇతర ఆదాయాలను ట్రెజరీలో జమ చేసే విధానం అమల్లో ఉంది. దీని స్థానంలో సమీపంలోని జాతీయ బ్యాంకులు, సహకార బ్యాంకులు లేదా పోస్టాఫీసుల్లో డిపాజిట్ చేసుకునేలా తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం--2018లో సవరణకు ఆమోదం తెలిపాం. దీంతో గ్రామపంచాయతీలకు సంబంధించిన నిధుల నిర్వహణ మరింత సులభతరం అవుతుంది.

### టెండర్లలో పారదర్శక విధానం కోసం కమిటీ

ప్రభుత్వ ఇంజినీరింగ్ పనుల్లో పరిపాలన అనుమతులు, అంచనా వ్యయాలు, భూసేకరణ, టెండర్లు, బిల్లుల చెల్లింపుల వరకు ఒకే విధానాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేయాలని కేబినెట్ నిర్ణయించింది. ఇంజనీరింగ్ పనులకు 2003లో తీసుకొచ్చిన జీవో 94 కీలకంగా ఉండేది. అన్ని టెండర్లు ఆ జీవోకు అనుగుణంగా ఉండేవి. అయితే 23 ఏళ్లలో ఆయా శాఖలు తమ పరిధిలో జరిగే పనులకు అనుగుణంగా జీవోలు మార్చి టెండర్ల ప్రక్రియను ఇష్టానుసారంగా మార్చేశాయి. ఈ నేపథ్యంలో టెండర్ల ప్రక్రియ అంతా ఒకే విధంగా ఉండేలా కేబినెట్ నిర్ణయం తీసుకుంది. కేంద్ర సంస్థలు, నిపుణుల సూచనల మేరకు టెండర్ల ప్రక్రియను ఒకే గొడుగు కిందకు తెచ్చేలా చట్టం చేయాలని తీర్మానించింది..' అని మంత్రి వెల్లడించారు. ఇప్పుడున్న ఐదుగురు కో--ఆప్షన్ సభ్యులకు తోడుగా ఒక ట్రాన్స్‌జెండర్‌ను నియమించాలని నిర్ణయించాం.

# సంక్షోభాలను తిప్పికొట్టాం

- ఆవిరి యంత్రం నుంచి హైడ్రోజన్ దాకా చేరుకున్నాం
- కామన్‌వెల్త్, ఒలింపిక్ క్రీడలను దేశంలోనే నిర్వహిస్తాం
- దేశ ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించడం ప్రభుత్వ బాధ్యత
- దేశంలోనే తొలిసారి చండీగఢ్‌లో హైడ్రోజన్ రైలు ప్రారంభోత్సవంలో ప్రధాని మోదీ

చండీగఢ్, జూలై 17: పశ్చిమాసియా లాంటి ఉద్రిక్తతలు 2014కు ముందు తలెత్తి ఉంటే దేశ రైల్వే వ్యవస్థ కుప్పకూలి ఉండేదని, తమ ప్రభుత్వం అనేక సంక్షోభాలను సమర్థవంతంగా ఎదుర్కొని తిప్పికొట్టిందని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. హైడ్రోజన్ రైలు ప్రారంభం ఒక ప్రధాన విజయమన్నారు. చండీగఢ్ కేవలం ఒక నగరం మాత్రమే కాదని, భారతదేశ అభివృద్ధికి ఆద ర్శ ప్రాంతంగా నిలుస్తోందని కొనియాడారు. ఇక్కడి మెరుగైన జీవనశైలి ప్రపంచదేశాల్లోనూ ప్రసిద్ధి చెందిందన్నారు. ఈ ప్రాంతానికి చండీమాత ఆశీస్సులు ఉన్నాయని అందువల్లే ఈ ప్రాంత అభివృద్ధికి ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని వివరించారు. దేశం వికసిత్ భారత్ దిశగా సాగిస్తున్న ప్రయాణంలో భవిష్యత్ సాంకేతికతలు, ఆవిష్కరణలు, ఆరోగ్య సంరక్షణపై ఆధారపడాలని ప్రధాని నొక్కి చెప్పారు. వర్తమాన, భవిష్యత్ తరాలకు ప్రయోజనం చేకూర్చే నిర్ణయాలు మనం తీసుకోవాలని, బీజేపీ ప్రభుత్వం ఈ దిశగా పనిచేస్తున్నాయని ప్రధాని మోదీ వివరించారు.

### దేశంలో తొలిసారి సున్నా ఉద్గారాల రైలు..

శుక్రవారం హరియాణాలోని జింద్ రైల్వే స్టేషన్‌లో దేశంలోనే తొలిసారిగా కర్బన ఉద్గారాలు విడుదల చేయని హైడ్రోజన్‌తో నడిచే రైలుతోపాటు, ఆరోగ్య సంరక్షణ, విద్య, రహదారి మౌలిక సదుపాయాలతో స హా రూ.4,700 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని నరేంద్ర మోదీ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ప్రధాని ప్రసంగిస్తూ.. ఈ ప్రాంత అభివృద్ధితో హరియాణా, హిమాచల్‌ప్రదేశ్, పంజాబ్, జమ్మూకశ్మీర్ ప్రజలకు కూడా మేలు చేకూరుతుంది. చండీగఢ్ ఒక ప్రధాన కేంద్రంగా అవతరించడం గర్వకారణం. 19వ శతాబ్దంలో ఆవిరియంత్రంతో నడిచే రైళ్లు కాలక్రమేణా అనేక మా ర్పు చేర్పులకు లోనయ్యాయి. 20వ శతాబ్దంలో డీజిల్, విద్యుత్ శక్తి ఇంధనం ఉండ గా, 21వ శతాబ్దంలో హైడ్రోజన్ శక్తితో రైళ్లు నడిచే రోజు రానే వచ్చింది. అంతర్జాతీయ ముడిచమురు సంక్షోభ సమయంలో దేశంలో హైడ్రోజన్ రైలు ప్రారంభించుకోవడం ఎంతో ప్రాధాన్యత కలిగి ఉంది. 2036లో ఒలింపిక్ క్రీడలను భారత్‌లోనే నిర్వహించనున్నాము. 2030లో కామన్‌వెల్త్‌కు ఆతి థ్యం ఇస్తాం. క్రీడాకారులకు అన్ని రకాల మెరుగైన సౌకర్యాలను కల్పిస్తాం. నూతన ఎంబీబీఎస్ కళాశాలకు ఆమోదం లభించిందని, త్వరలో తరగతులు ప్రారంభం అవుతా యి. ఇప్పుడు ప్రజలకు మెరుగైన వైద్య సౌకర్యాలు అందించడం తమ ప్రభుత్వ ప్రధాన బాధ్యత, ప్రజల హక్కు . గత 12 ఏళ్లలో దేశంలో అనేక ఏయిమ్స్ ఆసుపత్రులను ని ర్మించాం. వైద్య రంగంలో అనేక నూతన సం స్కరణలను ప్రవేశపెట్టాం. భారతదేశ నేర న్యాయ వ్యవస్థ సంస్కరణ దిశగా వలసవాద కాలం నాటి శిక్షాస్మృతి స్థానంలో కేంద్ర భా రతీయ న్యాయ సంహింతను తీసుకువచ్చామని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. పం జాబ్ జలంధర్ పర్యటన చేపట్టిన ప్రధాని మోదీ అమృత్ భారత్ పథకంలో భాగంగా 20 రాష్ట్రాల్లోని ఆధునీకరించిన 75 రైల్వేస్టేషన్లను వర్చువల్‌గా ప్రా రంభించారు. తెలుగు రాష్ట్రాల్లోని హైటెక్ సి టీ, రాయనపాడు, మంగళగిరి రైల్వేస్టేషన్లున్నాయి.

### హైడ్రోజన్ రైలు ప్రత్యేకతలు..

జింద్ రైల్వే స్టేషన్‌లో ప్రారంభించిన హైడ్రోజన్ రైలు 89 కిలోమీటర్ల జింద్ మార్గంలో నడుస్తుంది. జింద్ జంక్ష న్, గోహానా జంక్షన్ సోనిపత్‌లను కలుపుతూ, మధ్యంతర స్టేషన్లలో కూడా సేవలు అందిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం నడుస్తున్న అతికొద్ది హైడ్రోజన్ రైళ్లలో ఇది ఒకటి. ఈ రైలు రవాణా కోసం హైడ్రోజన్ సాంకేతికతను ఉపయోగించే దేశాల సరసన భారత్ చేరినట్లయ్యింది. హైడ్రోజన్ ఫ్యూయ ల్ సెల్ టెక్నాలజీతో నడుస్తుంది.

# రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతీ ఒక్కరు భాగస్వామ్యం కావాలి

- నాంపెల్లి నుండి అనుపురం ప్రధాన రహదారిపై చెట్లకు రేడియం స్టిక్కర్స్ ఏర్పాటు.
- జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.

**(పాష సయ్యద్, ప్రజాతీర్పు వేములవాడ) జులై 17**



రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, అప్రమత్తతతో పాటు ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించడం ద్వారానే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే పిలుపునిచ్చారు. అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా వేములవాడ పట్టణ పరిధిలోని పలు గ్రామాల ప్రజలకు, వాహనదారులకు, ప్రజాప్రతినిధులకు నాంపెల్లి వద్ద గల వెంకటేశ్వర కళ్యాణ మండపంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ...జిల్లాలో జనవరి నుండి ప్రతి నెల అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.రోడ్డు ప్రమాదాలకు 80% ప్రధాన కారణాలు మద్యం సేవించి వాహనాలు నడపడం,ఓవర్ స్పీడ్స్,హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపడం,రాంగ్ రూట్‌లో ప్రయాణించడం, మైనర్ డ్రైవింగ్ అని అన్నారు.ఈ నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ఇటీవలి కాలంలో జరిగిన ప్రమాదాలు ముఖ్యంగా నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం, హెల్మెట్ ధరించకపోవడం, సీట్‌బెల్ట్ ఉపయోగించకపోవడం వల్ల జరిగాయన్నారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించడం పోలీసుల కోసం కాదని, స్వీయ రక్షణతో పాటు కుటుంబ సభ్యుల భద్రత కోసం తప్పనిసరిగా పాటించాల్సిన బాధ్యత ప్రతి వాహనాదారునిపై ఉందన్నారు. ప్రధాన రహదారుల వెంబడి ఉన్న చెట్లకు రేడియం స్టికర్స్ ఏర్పాటు చేయడం,తరచు ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో రబ్బర్ స్ట్రిప్స్, ఇసుక డ్రంబులు బారి కెడ్స్, ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడకు రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వస్తారని, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించి పోలీసులకు సహకరించాలని సూచించారు. ప్రమాదంలో గాయపడిన వారిని గోల్డెన్ అవర్ (మొదటి గంట)లో ఆసుపత్రికి చేర్చిన వారికి ప్రభుత్వం రూ.25,000 ప్రోత్సాహక నగదు అందజేస్తోందన్నారు. అనంతరం ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లను పంపిణీ చేసి నాంపెల్లి నుండి అనుపురం గ్రామం వరకు ప్రధాన రహదారి వెంబడి ఉన్న చెట్లకు రాత్రి సమయంలో వాహనదారులకు ములములుపులు స్పష్టంగా కనిపించేలా రేడియం స్టికర్లను ఏర్పాటు చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో డిఎస్పీ శ్రీనివాసులు, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, సి.ఐ లు వీరప్రసాద్, శ్రీనివాస్, రవీందర్, ఎస్.ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.



## ఎస్ఐఆర్ నమోదు శాతం పెంచాలి

- బి.ఎల్.ఓలతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూలై 17**

జగిత్యాల అర్బన్, రూరల్ మండలాల పరిధిలో ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) కార్యక్రమం పురోగతి, నమోదు శాతాలపై జగిత్యాల ఆర్డీవో కార్యాలయంలో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పాల్గొని బి.ఎల్.ఓలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోపు ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియను పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఓటర్లకు పంపిణీ చేసిన ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తిగా నింపించి, వాటిని త్వరితగతిన బి.ఎల్.ఓలకు అందజేసేలా విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి ఇంటిని సందర్శించి అర్హులైన ప్రతి ఓటరు నమోదు ప్రక్రియలో భాగస్వామి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో మధుసూదన్, జగిత్యాల అర్బన్, రూరల్ మండల తహసీల్దార్ లు రామ్ మోహన్, హకీమ్, సూపర్వైజర్లు, బి.ఎల్.వో లు, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.



## గ్రంథాలయ భవన శంకుస్థాపనలో పాల్గొన్న ఎం పి రేణుకచౌదరి. ఎమ్మెల్యే కోరంలికనకయ్య

- టేకులపల్లిలో నూతన గ్రంథాలయానికి శంకుస్థాపన
- విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు) జులై 17**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండల కేంద్రంలో నూతన గ్రంథాలయ భవన నిర్మాణానికి ఘనంగా శంకుస్థాపన జరిగింది.ఈ కార్యక్రమానికి లిరాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుకా చౌదరి మరియు ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరంకనకయ్యముఖ్య అతిథులుగా హాజరై శంకుస్థాపన చేశారు.ఐ టి డి ఏ పి. ఓ .రాహుల్ ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎం పి శ్రీమతి రేణుకా చౌదరి, ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ... గ్రంథాలయాలు సమాజ అభివృద్ధికి, విద్యార్థుల విజ్ఞాన వికాసానికి, యువత పోటీ పరీక్షల సన్నద్ధతకు ఎంతో కీలకమైన కేంద్రాలని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన గ్రంథాలయ సౌకర్యాలు కల్పించడం ద్వారా విద్యార్థులు, యువత, ఉద్యోగార్థులు, పుస్తక ప్రియులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ప్రజలకు మెరుగైన విద్యా వాతావరణాన్ని అందించడంలో భాగంగానే ఈ నూతన గ్రంథాలయ భవన నిర్మాణాన్ని చేపట్టామని, భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా ఆధునిక సౌకర్యాలతో గ్రంథాలయాన్ని అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వీరబాబు ఎం ఆర్ ఓ వీరభద్రం ఎం పి డి ఓ శ్రీదేవి ఆత్మ కమిటీ చైర్మన్ మంగీలాల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఖాదర్ బాబు ప్రధాన కార్యదర్శి కాలే ప్రసాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్ ప్రజాప్రతినిధులు, జిల్లా గ్రంథాలయ సంస్థ అధికారులు, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, యువత మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.కార్యక్రమం అనంతరం విద్యార్థులు, యువత హర్షం వ్యక్తం చేసారు.



## లైబ్రరీయన్ గోపికి ఘన సత్కారం

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) జులై 17**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి కాలేజీ శాఖ గ్రంథాలయ లైబ్రరీన్ ఉప్పు గోపి సేవలు మరువలేనివని పోటీ పరీక్షలు అభ్యర్థులు పేర్కొన్నారు. బదిలీపై చెన్నూర్ గ్రంథాలయానికి వెళ్తున్న గ్రంథాలయ అధికారి ఉప్పు గోపి,ని పోటీ పరీక్షల అభ్యర్థులు గ్రంథాలయం ఆవరణలో నిర్వహించిన అభినందన సభలో మాట్లాడారు. గోపి,ని శాలువాతో ఘనంగా సత్కరించి, మెమొంటోను బహుకరించారు. రూ. 75 లక్షల నూతన గ్రంథాలయ భవనం, నూతన బోరు గోపీ హయాంలోనే పూర్తి అయ్యాయని వెల్లడించారు. అభ్యర్థులతో, స్నేహపూర్వకంగా ఉండి ప్రతి ఒక్క పుస్తకాన్ని తమకు అందుబాటులో ఉంచేవారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పోటీ పరీక్షల అభ్యర్థులు బండి ప్రవీణ్ కుమార్, ఇప్ప రాజేంద్రప్రసాద్, తాటిపాముల నరేష్, దామెర విజయ్, దాసరి అలేఖ్య, అటెండర్ ఇరుగురాల శ్రీనివాస్, స్వీపర్ నీలి లక్ష్మి, పాల్గొన్నారు.

## గిగ్ వర్కర్లకు కొత్త పెన్షన్ స్కీమ్!

సంఘటిత, అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు కొత్త కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం తీసుకురాబోతున్నట్టు తెలుస్తోంది. కార్మికులు, యజమానులు ఇచ్చే వాటాలను సేకరించి దీర్ఘకాలిక ప్రభుత్వ హామీ ఉన్న సెక్యూరిటీలలో పెట్టుబడి పెట్టి ప్రతి సంవత్సరం అందులో వడ్డీని జమ చేస్తారు. గిగ్ వర్కర్లకు 60 ఏండ్లు వచ్చాక ఈ పథకంలో ప్రతిపాదించిన టార్గెట్ రిటైర్మెంట్ సమ్‌ను అప్పటికి అమల్లో ఉన్న అన్యుటీ, వడ్డీ రేట్ల ఆధారంగా నెలవారీ పెన్షన్‌గా సమకూరుస్తారని కేంద్రానికి చెందిన ఓ అధికారి వెల్లడించారు.ఈ కొత్త పథకాన్ని ఈపీఎఫ్‌వో చేపట్టే తదుపరి సంస్కరణలలో భాగంగా అమలు చేయాలని చూస్తోంది. ప్రస్తుతం ఉద్యోగ పెన్షన్ పథకంలో లేని కార్మికులకు కూడా పెన్షన్ భద్రత కల్పించడమే దీని ప్రధాన లక్ష్యం.



## తెలంగాణ సంస్కృతికి బోనాలు ప్రతీక

- మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు
- వేములవాడలో వైభవంగా మత్తడి పోచమ్మ, బద్ది పోచమ్మల బోనాలు

**(పాష సయ్యద్, ప్రజాతీర్పు వేములవాడ జులై 17**

వేములవాడ పట్టణంలోని తూర్పువాడ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో శ్రీ మత్తడి పోచమ్మ -- శ్రీ బద్ది పోచమ్మ అమ్మవార్ల బోనాల పండుగను శుక్రవారం భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఆషాఢ మాస సంప్రదాయాన్ని ప్రతిబింబిస్తూ సాగిన ఈ వేడుకలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ ఉత్సవాలకు మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, పలువురు కౌన్సిలర్లు ముఖ్య అతిథులుగా విచ్చేసి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ప్రజాప్రతినిధులకు వేద ఆశీర్వచనాలు అందించి, తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు, విశిష్ట జీవన విధానానికి ఆషాఢ మాస బోనాల పండుగ ఒక ప్రతీక అని కొనియాడారు. మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఏటా ఈ ఉత్సవాలను అత్యంత భక్తిప్రపత్తులతో నిర్వహించడం అభినందనీయమన్నారు. అమ్మవారి కరుణాకటాక్షాలతో సకాలంలో వర్షాలు కురిసి, పాడిపంటలతో రైతాంగం సుభిక్షంగా ఉండాలని, పట్టణ ప్రజలంతా ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. రానున్న మరికొద్ది రోజుల్లో స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో పట్టణ రూపురేఖలు మారనున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, కౌన్సిలర్లు, బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య, ఆలయ కమిటీ సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, మున్నూరు కాపు సంఘం సభ్యులు, నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అవసరమైతే ఆత్మగానైనా తిరిగొస్తా.. సోనమ్ వాంగ్‌చుక్

పేపర్ లీకేజీలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్న డిమాండ్‌తో ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిరాహార దీక్ష చేస్తున్న పర్యావరణ కార్యకర్త, విద్యావేత్త సోనమ్ వాంగ్ చుక్ ఆరోగ్యంపై సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతున్నది. ఆయన దీక్ష శుక్రవారం 20వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 20న కాక్రోచ్ జనతా పార్టీ నిర్వహించే పార్లమెంట్ మార్చ్ వరకు తాను ప్రాణాలతోనే ఉంటానని చెప్పారు. అది సాధ్యం కాకపోతే ఆత్మగానైనా తిరిగి వస్తానని చెప్పారు. 'బయటకు నేను బలహీనంగా ఉన్నాను కాని లోపల ఎంతో బలంగా ఉన్నాను.

## అటవీ అధికారుల వేధింపుల వల్లే రైతు ఆత్మహత్యాయత్నం

- అటవీ అధికారులపై హత్యాయత్నం కేసు పెట్టాలి
- బిజెపి రాష్ట్ర నేత కొయ్యల ఏమాజి డిమాండ్

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) జులై 17**



అటవీశాఖ అధికారులు వేధింపులకు గురి చేయడం, భూమిని సాగు చేయనివ్వక పోవడం వల్లనే నూకల తిరుపతి అనే పేద రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేశారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జడ్పీటీసీ ల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు కొయ్యల ఏమాజి విమర్శించారు. మంచిర్యాల జిల్లా వేమనాపల్లి మండలం చామనపల్లి గ్రామానికి చెందిన నూకల తిరుపతి అనే రైతు పురుగుల మందు తాగి బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ రోజు ఏమాజి ఆసుపత్రికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను,పరామర్శించడం జరిగింది. ఈ సంవత్సరం అటవీశాఖ అధికారులు వ్యవసాయ పంటలు సాగు చేయనివ్వక పోవడం వల్లనే మనస్థాపం చెంది ఆత్మహత్యాయత్నం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆత్మహత్యాయత్నం చేసుకోవడానికి కారణమైన అటవీశాఖ అధికారులపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా అటవీశాఖ అధికారులు తమ పద్ధతి మార్చుకోవాలని లేకుంటే దాడులు తప్పవని హెచ్చరించారు.

## లవ్ ఎఫైర్ విఫలమై బీటెక్ విద్యార్థి సూసైడ్...

కురవి మండల వాసి గా గుర్తించిన ఇబ్రహీంపట్నం పోలీసులు

**కురవి జులై 17 (ప్రజా తీర్పు విలేఖరి)**



చదువు పేరుతో హైదరాబాద్ లో ఒక కాలేజీ లో ఉండి చదువుకోవాల్సిన సమయంలో ప్రేమ,దోమ అనుకుంటూ ప్రేమ వలలో పడి చివరికి మృత్యువుతో పోరాడి చివరికి ఓడిపోయారు.వివరాల్లోకి వెళితే కురవి మండలంలోని రాజోలు గ్రామానికి చెందిన వాసుదేవ్ హైదరాబాద్ సిద్దార్థ ఇంజనీరింగ్ కళాశాల లో బి టెక్ సెకండ్ ఇయర్ చదువుతున్నాడు.చదువుతున్న క్రమంలో ప్రేమ విఫలమై హైదరాబాద్ ఇబ్రహీంపట్నం లోని యంబిఆర్ నగర్ లో భవనం పై నుంచి కిందకు దూకి ప్రాణాలు కోల్పోయాడు.సమాచారం అందుకున్న వెంటనే ఇబ్రహీంపట్నం పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.ప్రేమ వ్యవహారమే మృతికి కారణమని పోలీసులు భావిస్తున్నారు.

# మంథనిని మోడల్ టౌన్‌గా తీర్చిదిద్దే దిశగా అభివృద్ధి పనులు వేగవంతం

మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్

**మంథని, జూలై 17 (ప్రజాతీర్పు)**




మంథని పట్టణాన్ని మోడల్ టౌన్‌గా, భవిష్యత్తులో సిటీ స్థాయికి తీసుకెళ్లే లక్ష్యంతో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ తెలిపారు. అంబేద్కర్ చౌరస్తా నుంచి బ్రిడ్జి వరకు 90 అడుగుల ప్రధాన రహదారి విస్తరణ పనులకు వ్యాపారులు స్వచ్ఛందంగా సహకరిస్తుండటం అభినందనీయమని పేర్కొన్నారు. రోడ్డు విస్తరణ కార్యక్రమానికి ముందుగా మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, ముస్కుల సురేందర్ రెడ్డికి చెందిన నిర్మాణాలను తొలగించి ఆదర్శంగా నిలిచారని, అనంతరం పలువురు వ్యాపారులు కూడా స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని తెలిపారు. త్వరలోనే బస్టాండ్, జీపీ కాంప్లెక్స్ ప్రాంతాల్లో కూడా 90 అడుగుల రోడ్డు అభివృద్ధి పనులు చేపడతామని చెప్పారు. మంథనిలో సమీకృత వెజ్--నాన్ వెజ్ మార్కెట్‌ను త్వరలో ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. అలాగే ఆధునిక ప్రభుత్వ ఆసుపత్రి, రావుల చెరువు, అయ్యగారి చెరువు అభివృద్ధి పనులు కూడా వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. రావుల చెరువు అభివృద్ధికి రూ.5 కోట్ల నుంచి రూ.10 కోట్ల వరకు నిధులు మంజూరైనట్లు పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్ నుంచి గాంధీ చౌక్ వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయడంతో పాటు క్యాంప్ ఆఫీస్ రోడ్డును ఆధునికంగా అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. దసరా నాటికి బస్టాండ్, జీపీ కాంప్లెక్స్‌ను పూర్తిగా పునర్నిర్మించి మూడు అంతస్తులతో పాటు 20 నుంచి 25 గదుల లాడ్జింగ్ సౌకర్యం కల్పించనున్నట్లు వెల్లడించారు. పుష్కరాల నాటికి మంథనిని ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని, అభివృద్ధి కార్యక్రమాలకు మద్దతు ఇస్తున్న ప్రజలు, వ్యాపారులకు మున్సిపాలిటీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం మంథని పట్టణంలోని పలు వ్యాపార సముదాయాలు, నిర్మాణాల కూల్చివేత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన చౌరస్తా అంబేడ్కర్ కూడలిలో కొంత కూల్చివేతలు చేపట్టడంతో జనకోలాహలం కనిపించింది.

# సైబర్ నేరాలపై ప్రజలను నిత్యం అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలి

- సీసీటీఎన్ఎస్ 2.0, ఈ-సాక్ష్య వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించాలి
- సుజాతనగర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**(జక్కుల ఫాల్గుణ, ప్రజా తీర్పు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జులై 17**



వార్షిక తనిఖీలలో భాగంగా శుక్రవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సుజాతనగర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ముందుగా కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ పుష్పగుచ్ఛం అందించి జిల్లా ఎస్పీకి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తించే సిబ్బంది నుంచి జిల్లా ఎస్పీ గౌరవ వందనం స్వీకరించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో వాహనాల సంరక్షణ కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనాల షెడ్‌ను జిల్లా ఎస్పీ ప్రారంభించారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తించే సిబ్బంది ప్రభుత్వ కిట్ ఆర్టికల్స్‌ను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, అధికారులకు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని ఎస్పీ సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. సీసీటీఎన్ఎస్ 2.0లో కేసుల నమోదు, దర్యాప్తు సంబంధిత వివరాలను ఎప్పటికప్పుడు సక్రమంగా అప్‌డేట్ చేయాలని, సీసీటీఎన్ఎస్ 2.0, ఈ-సాక్ష్య అందుబాటులో ఉన్న సాంకేతిక సదుపాయాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌లో వర్టికల్స్ వారీగా విధులు నిర్వర్తించే సిబ్బందిని ఒక్కొక్కరిగా వారి పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా పోలీస్ స్టేషన్ పరిధిలో నిత్యం అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్పీ తెలిపారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో నిరంతరం సంచరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. డయల్--100కు ఫోన్ రాగానే సంఘటనా స్థలానికి వేగంగా చేరుకుని బాధితులకు అండగా నిలవాలని తెలిపారు. పోలీస్ స్టేషన్‌లో పనిచేసే అధికారులు, సిబ్బంది సమస్యలను జిల్లా ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీతో పాటు అధికారులు పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ, సీఐ ఆర్. వెంకటేశ్వర్లు, ఎస్సై రమాదేవి మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఈనెల 18,19న పాల్వంచలో జరిగే తెలంగాణ గిరిజన సమాఖ్య(TGS)రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

- తెలంగాణ గిరిజన సమైక్య (TGS) జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ రవీందర్ నాయక్.

**(పగడాల రామారావుప్రజా తీర్పు బయ్యారం మండల ప్రతినిధి )జూలై 17**

బయ్యారం మండలంలోని సంతులాల్ పోడు తండాలో తెలంగాణ గిరిజన సమైక్య రాష్ట్ర మహాసభలో కరపత్రాలను ఆవిష్కరించి జూలై 18,19న కొత్తగూడెం జిల్లా పాల్వంచ లో జరిగే తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ గిరిజన సమైక్య జిల్లా కార్యదర్శి మాలోత్ రవీందర్ నాయక్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మాలోత్ రవీందర్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో గిరిజన సమస్యల పరిష్కారానికి గిరిజన సమాఖ్య ఉద్యమిస్తుందన్నారు. రాష్ట్ర మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. కేంద్ర ప్రభుత్వం 10% రిజర్వేషన్లు అమలు చేయకుంటే ఆందోళనలు తప్పమన్నారు గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్లు ఇస్తామని మోసం చేసింది బిజెపి మోడీ ప్రభుత్వం అని తెలిపారు రాష్ట్రంలో గిరిజన గ్రామ పంచాయతీల అభివృద్ధికి 1000 కోట్లు కేటాయించాలన్నారు. గిరిజనులకు మూడెకరాల భూమి ఇవ్వాలన్నారు. తండాల్లో ,గూడాలో నివసించే గిరిజనులకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. గిరిజనుల హక్కుల కోసం సమస్యల పరిష్కారం కోసం 18, 19న పాల్వంచలో రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నామని వేలాదిమంది గిరిజనులు మహాసభల్లో పాల్గొనీ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు. గుగులోతు రవి బోడ పద్మ కాంతి మౌనిక శారద నంద తదితరులు పాల్గొన్నారు



## ప్లాస్టిక్ వద్దు-పర్యావరణ పరిరక్షణ ముద్దు..

### గ్రామాలను మహిళలు ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలి...

**(రవీందర్, ప్రజా తీర్పు హుస్నాబాద్) జులై 17**

గ్రామాల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించాలని మండల మహిళా సమాఖ్య మహిళా సంఘాల ఆధ్వర్యంలో స్టీల్ బ్యాంక్ వార్షికోత్సవాన్ని శుక్రవారం చిగురుమామిడి ఉదయలక్ష్మీ సహకార మండల సమాఖ్య కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చిగురుమామిడి గ్రామ సర్పంచ్ ఆకవరం భవాని ప్రసాద్,హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అందె సురేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించి గ్రామాలను ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు మహిళా సంఘాలు ముందుండాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణ కాలుష్యంతో పాటు అనేక అనారోగ్య సమస్యలు,క్యాన్సర్ వంటి వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. కుటుంబంలో మహిళ ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని,అందుకే మహిళలు పర్యావరణ పరిరక్షణలో కీలక పాత్ర పోషించాలన్నారు. శుభకార్యాలు,వివాహాలు,ఇతర వేడుకల్లో ప్లాస్టిక్ వస్తువులు,ప్లాస్టిక్ పాత్రలకు బదులుగా స్టీల్ బ్యాంక్ పాత్రలు వాడాలన్నారు. గ్రామాల్లో మహిళా సంఘాల ద్వారా అందుబాటులో ఉన్న స్టీల్ పాత్రలను వినియోగించాలని కోరారు. టిఫిన్ సెంటర్లు,హోటళ్లలో ప్లాస్టిక్ గ్లాసుల స్థానంలో స్టీల్ గ్లాసులను మాత్రమే ఉపయోగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. "ప్లాస్టిక్ వద్దు--పర్యావరణమే ముద్దు", "ప్లాస్టిక్ వద్దు -- స్టీల్ వస్తువులే ముద్దు" అనే నినాదాలతో ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్ష్మీరాజు యాదవ్,డిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి చిటుమల్ల రవీందర్,కాంగ్రెస్ సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ జిల్లెల్ల రమేష్,మండల సీనియర్ నాయకులు పూల లచ్చిరెడ్డి,బాలకృష్ణ చారి,టి-సెర్ప్ ఏపీఎం మండల రజిత,మండల సమాఖ్య అధ్యక్షురాలు గందె రజిత,కార్యదర్శి కోనేటి స్వప్న,సీసీలు,గ్రామ వీవోఏలు,స్వశక్తి మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఎంఆర్పీ కంటే అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే చర్యలు

### పారాక్వాట్ విక్రయిస్తే కఠిన చర్యలు ఏడిఏ అంజనీ మిశ్రా

**మంథని, జూలై-17 (ప్రజాతీర్పు)**

మంథని డివిజన్ పరిధిలోని ఎరువుల డీలర్లతో శుక్రవారం నిర్వహించిన డివిజన్ స్థాయి సమావేశంలో వ్యవసాయ శాఖ కీలక ఆదేశాలు జారీ చేసింది. సమావేశంలో మండల వ్యవసాయ అధికారులు బి. రామకృష్ణ కమాన్‌పూర్ కె. శ్రీకాంత్ రామగిరి డాక్టర్ డి. నవ్య మంథని తో పాటు డివిజన్ పరిధిలోని ఎరువుల డీలర్లు పాల్గొన్నారు. సమావేశంలో ఏడీఏ అంజనీ మిశ్రా మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులపై అదనపు భారం పడకుండా ఎరువులను గరిష్ఠ చిల్లర ధర ఎంఆర్పీ కంటే అధిక ధరలకు విక్రయించరాదని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించి అధిక ధరలకు విక్రయించిన డీలర్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో వరి విత్తనాలు కొనుగోలు చేసిన రైతుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని డీలర్లకు సూచించారు. అలాగే పెసర, కంది, మినుములు వంటి ఆరుతడి పంటల విత్తనాలను తగిన స్థాయిలో అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. పారాక్వాట్ పురుగుమందు నిషేధంలో ఉన్నందున ఎట్టి పరిస్థితుల్లోనూ దాని విక్రయం చేపట్టరాదని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి పంటల వైపు మొగ్గు చూపాలని వ్యవసాయ అధికారులు సూచించారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు సకాలంలో అందుబాటులో ఉండేలా డీలర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సమావేశంలో పిలుపునిచ్చారు.




## సర్ పై కోల రవీందర్ ముదిరాజ్ వినూత్న అవగాహన ప్రచారం

**సూరారం, జులై 17(ప్రజా తీర్పు )**

సూరారం కాలనీలో బస్ స్టాప్ లో, ఫస్ట్ హోం జెండా సెకండ్ హోమ్ జెండా,సూరారం ఎక్స్ రోడ్, ప్రాంతాలలో ప్రజలకు ఎడ్యుకేట్ చేస్తూ మీరు తప్పనిసరిగా ఓటును నమోదు చేసుకోవాలని భవిష్యత్తులో ఓటు ఆధార్ లింక్ చేసే అవకాశాలు ఉన్నాయని అప్పుడు మనకు ఇబ్బంది జరగవచ్చు అని వారికి అవగాహన కల్పిస్తూ సామాజిక పర్యావరణ ప్రేమికుడు కోల రవీందర్ ముదిరాజు గారు ప్రజల వద్దకు నేరుగా వెళ్లి, కొత్తగా ఓటు నమోదు చేసుకో వాల ని మీ సేవ ఆన్లైన్ లో, చేసుకోవాలని మీ ఇంట్లో సెల్ స్మార్ట్ ఫోన్ ఉన్నట్టయితే మీ పిల్లల ద్వారా కూడా ఆన్లైన్లో చేసుకోవచ్చని, సొంతంగా స్కెచ్ పెన్ తో కాటన్ బట్ట పై వ్రాసి బ్యానర్ తో ప్రచారం చేయడం, సొంత మైకుల ద్వారా రికార్డు చేసి అక్కడక్కడ చౌరస్తాలో మైకు ద్వారా వినిపించడం జరుగుతున్నది, ఈ కార్యక్రమంలో 60 గజాల శ్యామ్,గుట్ట అశోక్ ఆర్ లక్ష్మీనారాయణ,జి రమేష్, రాజు,ఆంజనేయులు,దేవి రెడ్డి మొదలగువారు సీనియర్ సిటిజన్ తో పాటు, యువకులు, ఈ యొక్క ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ ప్రచారాన్ని చూసి ప్రజలు వారి సెల్ఫోన్లో బంధించడం ఇతరులకు పంపడం గర్వకారణం.

## మంథనిలో న్యాక్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌కు రూ.20 కోట్ల మంజూరు

**మంథని, జూలై-17 (ప్రజాతీర్పు)**



పెద్దపల్లి జిల్లా మంథనిలో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ (ఎన్ఏసీ) స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ఈ కేంద్ర భవన నిర్మాణానికి రూపాయలు 20 కోట్లు మంజూరు చేస్తూ రవాణా, రోడ్లు, భవనాల టిఆర్అండ్‌బి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా నిర్మాణ రంగానికి అవసరమైన అత్యుత్తమ మానవ వనరులను తీర్చిదిద్దడంలో ఈ కేంద్రం కీలక పాత్ర పోషించనుంది. నిర్మాణ రంగంలో వస్తున్న ఆధునిక సాంకేతికతను యువత అందిపుచ్చుకునేలా అంతర్జాతీయ స్థాయి నైపుణ్య శిక్షణ ఈ కేంద్రంలో అందుబాటులో ఉండనుంది. స్వల్పకాలిక, దీర్ఘకాలిక కోర్సుల ద్వారా శిక్షణ పొందే వారికి స్వయం ఉపాధితో పాటు దేశీయ, అంతర్జాతీయ ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కూడా లభించే అవకాశం ఉంది. మంథనికి ఈ ప్రతిష్ఠాత్మక న్యాక్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను కేటాయించడంపై రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఉత్తర తెలంగాణ యువతకు నాణ్యమైన నైపుణ్య శిక్షణ అందించడంతో పాటు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఉద్యోగ అవకాశాలను కల్పించే వారధిగా ఈ కేంద్రం నిలుస్తుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## నర్సింగరావు పల్లిలో ఏఈఓ స్వర్ణలత ఆధ్వర్యంలో రైతు అవగాహన సదస్సు

**నిజాంసాగర్ /జులై 17( ప్రజా తీర్పు )**

నిజాంసాగర్ మండలం నర్సింగ్‌రావుపల్లి గ్రామంలో శుక్రవారం రైతులకు ఎల్-నినో ప్రభావాలు, వాతావరణ మార్పులు మరియు పంటల వైవిధ్యీకరణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ స్వర్ణలత మాట్లాడుతూ.. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా వరి సాగుకు బదులుగా తక్కువ నీటి అవసరమున్న మొక్కజొన్న, జొన్న, సజ్జలు, పప్పుధాన్యాలు, నువ్వులు, వేరుశెనగ వంటి పంటలను సాగు చేయడం రైతులకు ప్రయోజనకరమని సూచించారు. ఎల్-నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని, పంటల ఎంపికలో వాతావరణ శాఖ హెచ్చరికలు, వ్యవసాయ శాఖ సూచనలను తప్పనిసరిగా పాటించాలని రైతులకు సూచించారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సాగు పద్ధతులను అవలంబిస్తే దిగుబడులు, ఆదాయం మెరుగుపడే అవకాశాలు ఉంటాయని వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బార్దవల్ ఇందల్, జీపీవో ఖాజా, స్థానిక నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## విలాసాగర్‌లో నూతన సీసీ కెమెరాలను ప్రారంభించిన హుజురాబాద్ ఏసీపీ మాధవి

**జమ్మికుంట, జూలై 17 (ప్రజాతీర్పు)**



గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడతాయని హుజరాబాద్ ఏసీపీ మాధవి పేర్కొన్నారు. శుక్రవారం జమ్మికుంట మండల పరిధిలోని విలాసాగర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏడు సీసీ కెమెరాలను జమ్మికుంట టౌన్ సీఐ రామకృష్ణ, ఎస్సై ఎన్. రమేష్‌లతో కలిసి ఏసీపీ రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాధవి మాట్లాడుతూ... సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవడం ద్వారా నేరాలను త్వరితగతిన అదుపు చేయవచ్చని తెలిపారు. గ్రామంలో ఏర్పాటు చేసిన ఈ సీసీ కెమెరాల పనితీరును పరిశీలిస్తూ, వాటి ప్రాముఖ్యతను, ఉపయోగాలను గ్రామ ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు. ప్రతి ఒక్కరూ నిఘా నేత్రాల ప్రాధాన్యతను గుర్తించి, గ్రామాల రక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ సర్పంచి శ్రీధర్, ప్రజాప్రతినిధులు, పోలీసు సిబ్బంది గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఈటల రాజేందర్ పరామర్శ

**జమ్మికుంట జూలై 17 (ప్రజాతీర్పు)**



ఇల్లంత కుంట మండలం సిరిసేడు గ్రామానికి చెందిన కొక్కుల దేవేందర్ సతీమణి విజయ ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ శుక్రవారం సిరిసేడు గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి విజయ చిత్రపటం వద్ద ఆయన పుష్పాంజలి ఘటించి, ఘన నివాళులు అర్పించారు. అనంతరం మృతురాలి భర్త దేవేందర్, వారి కుటుంబ సభ్యులను ఈటల రాజేందర్ ఓదార్చారు. విజయ అకాల మరణం పట్ల తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, ఆ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అధైర్యపడవద్దని, కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో ఎంపీతో పాటు స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# భూ వివాదాలు తగ్గించడానికే భూ సర్వే- రీ -సర్వే

### ఎండపల్లి తహసీల్దార్ ఎడ్ల అనిల్ కుమార్

**( ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు ఎండపల్లి) జులై 17 :**



భూ వివాదాలు తగ్గించి రైతులకు మేలైన సేవలు అందించడానికే ప్రభుత్వం భూ రీ-సర్వే కార్యక్రమం చేపట్టినట్లు రైతులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎండపల్లి మండల తహసీల్దార్ ఎడ్ల అనిల్ కుమార్ పేర్కొన్నారు. ఎండపల్లి మండలంలోని పడకల్ గ్రామంలో భూ- రీసర్వే కార్యక్రమం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో తహసీల్దార్ మాట్లాడుతూ భూ-రీ సర్వేలో రైతుల భూముల సరిహద్దులు, విస్తీర్ణం మరియు రికార్డులను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం (డీజీపీస్ , ఈటీఎస్ , డ్రోన్ వంటి పద్ధతులు) ఉపయోగించి మళ్లీ ఖచ్చితంగా కొలిచి నమోదు నమోదు చేస్తారని అన్నారు. భూముల సరిహద్దులను ఖచ్చితంగా నిర్ధారించడానికి, పాత రికార్డుల్లో ఉన్న పొరపాట్లను సరిచేస్తూ రైతుల మధ్య సరిహద్దు వివాదాలను తగ్గించడానికి భూ రికార్డులను ఆధునికీకరించి డిజిటల్ రూపంలో అందుబాటు లోకి తీసుకురావడమే కాకుండా భూమికి సంబంధించిన సేవలు, లావాదేవీలతో పాటు ప్రభుత్వ పథకాల అమలు పారదర్శకంగా చేయడానికి ఈ కార్యక్రమం చేపట్టినట్లు వెల్లడించారు. రైతులంతా భూ రీ సర్వే సమయంలో తప్పనిసరిగా తమ భూములకు సంబంధించిన భూ పత్రాలతో సిద్ధంగా ఉండి, సర్వే బృందానికి సహకరించి, సరిహద్దులను నిర్ధారించుకోవాలని సూచించారు. తమ భూములపై ఏవైనా సందేహాలు, అభ్యంతరాలు ఉంటే వెంటనే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ బెడ్డల ప్రవీణ్, మండల గిర్దావర్ తోడేటి అన్వేష్, కొత్తపేట క్లస్టర్ వ్యవసాయ విస్తరణాధికారిని కె. మౌనిక, పంచాయతీ కార్యదర్శి విజయ్, వార్డు సభ్యులు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతీ ఒక్కరు భాగస్వామ్యం కావాలి



- జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.లి

**(నారుకట్ల మదు, ప్రజా తీర్పు రాజన్న సిరిసిల్ల జిల్లా) జులై 17**

రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, అప్రమత్తతతో పాటు ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించడం ద్వారానే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే పిలుపునిచ్చారు. అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా వేములవాడ పట్టణ పరిధిలోని పలు గ్రామాల ప్రజలకు, వాహనదారులకు, ప్రజాప్రతినిధులకు నాంపెల్లి వద్ద గల వెంకటేశ్వర కళ్యాణ మండపంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ...జిల్లాలో జనవరి నుండి ప్రతి నెల అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.రోడ్డు ప్రమాదాలకు 80% ప్రధాన కారణాలు మద్యం సేవించి వాహనాలు నడపడం,ఓవర్ స్పీడ్స్,హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపడం,రాంగ్ రూట్‌లో ప్రయాణించడం, మైనర్ డ్రైవింగ్ అని అన్నారు.ఈ నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ఇటీవలి కాలంలో జరిగిన ప్రమాదాలు ముఖ్యంగా నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం, హెల్మెట్ ధరించకపోవడం, సీట్‌బెల్ట్ ఉపయోగించకపోవడం వల్ల జరిగాయన్నారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించడం పోలీసుల కోసం కాదని, స్వీయ రక్షణతో పాటు కుటుంబ సభ్యుల భద్రత కోసం తప్పనిసరిగా పాటించాల్సిన బాధ్యత ప్రతి వాహనాదారునిపై ఉందన్నారు. ప్రధాన రహదారుల వెంబడి ఉన్న చెట్లకు రేడియం స్టికర్స్ ఏర్పాటు చేయడం,తరచు ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో రబ్బర్ స్ట్రిప్స్, ఇసుక డ్రంబులు బారి కెడ్స్, ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడకు రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వస్తారని, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించి పోలీసులకు సహకరించాలని సూచించారు. ప్రమాదంలో గాయపడిన వారిని గోల్డెన్ అవర్ (మొదటి గంట)లో ఆసుపత్రికి చేర్చిన వారికి ప్రభుత్వం రూ.25,000 ప్రోత్సాహక నగదు అందజేస్తోందన్నారు. అనంతరం ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లను పంపిణీ చేసి నాంపెల్లి నుండి అనుపురం గ్రామం వరకు ప్రధాన రహదారి వెంబడి ఉన్న చెట్లకు రాత్రి సమయంలో వాహనదారులకు ములములుపులు స్పష్టంగా కనిపించేలా రేడియం స్టికర్లను ఏర్పాటు చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో డిఎస్పీ శ్రీనివాసులు, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, సి.ఐ లు వీరప్రసాద్, శ్రీనివాస్, రవీందర్, ఎస్.ఐ లు సిబ్బంది పాల్గొన్నారు. "స్వీయ రక్షణ కోసం... కుటుంబ క్షేమం కోసం... ప్రతి ఒక్కరూ హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలి. నాంపెల్లి నుండి అనుపురం ప్రధాన రహదారిపై చెట్లకు రేడియం స్టికర్స్ ఏర్పాటు. రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, అప్రమత్తతతో పాటు ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించడం ద్వారానే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే పిలుపునిచ్చారు. అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా వేములవాడ పట్టణ పరిధిలోని పలు గ్రామాల ప్రజలకు, వాహనదారులకు, ప్రజాప్రతినిధులకు నాంపెల్లి వద్ద గల వెంకటేశ్వర కళ్యాణ మండపంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ...జిల్లాలో జనవరి నుండి ప్రతి నెల అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.రోడ్డు ప్రమాదాలకు 80% ప్రధాన కారణాలు మద్యం సేవించి వాహనాలు నడపడం,ఓవర్ స్పీడ్స్,హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపడం,రాంగ్ రూట్‌లో ప్రయాణించడం, మైనర్ డ్రైవింగ్ అని అన్నారు.ఈ నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ఇటీవలి కాలంలో జరిగిన ప్రమాదాలు ముఖ్యంగా నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం, హెల్మెట్ ధరించకపోవడం, సీట్‌బెల్ట్ ఉపయోగించకపోవడం వల్ల జరిగాయన్నారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించడం పోలీసుల కోసం కాదని, స్వీయ రక్షణతో పాటు కుటుంబ సభ్యుల భద్రత కోసం తప్పనిసరిగా పాటించాల్సిన బాధ్యత ప్రతి వాహనాదారునిపై ఉందన్నారు. ప్రధాన రహదారుల వెంబడి ఉన్న చెట్లకు రేడియం స్టికర్స్ ఏర్పాటు చేయడం,తరచు ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో రబ్బర్ స్ట్రిప్స్, ఇసుక డ్రంబులు బారి కెడ్స్, ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడకు రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వస్తారని, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించి పోలీసులకు సహకరించాలని సూచించారు. ప్రమాదంలో గాయపడిన వారిని గోల్డెన్ అవర్ (మొదటి గంట)లో ఆసుపత్రికి చేర్చిన వారికి ప్రభుత్వం రూ.25,000 ప్రోత్సాహక నగదు అందజేస్తోందన్నారు. అనంతరం ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లను పంపిణీ చేసి నాంపెల్లి నుండి అనుపురం గ్రామం వరకు ప్రధాన రహదారి వెంబడి ఉన్న చెట్లకు రాత్రి సమయంలో వాహనదారులకు ములములుపులు స్పష్టంగా కనిపించేలా రేడియం స్టికర్లను ఏర్పాటు చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో డిఎస్పీ శ్రీనివాసులు, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, సి.ఐ లు వీరప్రసాద్, శ్రీనివాస్, రవీందర్, ఎస్.ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.



## ఓటు హక్కు పరిరక్షణకు కాంగ్రెస్ బీఎల్ఏలు కృషి చేయాలి

### డీసీసీ అధ్యక్షుడు గాజశీగి.నందయ్య

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూలై 17**

రాజ్యాంగం కల్పించిన విలువైన ఓటు హక్కును అర్హులైన ప్రతి పౌరుడు పొందాల్సిన అవసరం ఉందని, ఓటు హక్కు పరిరక్షణలో కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏలు కీలక పాత్ర పోషించాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య అన్నారు.శుక్రవారం జగిత్యాల మండలంలోని పోలాస గ్రామములో పర్యటించిన ఆయన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా బీఎల్ఏలు, పార్టీ నాయకులతో మాట్లాడి ప్రక్రియ పురోగతిని తెలుసుకున్నారు. ఓటు హక్కుకు అర్హులైన వారు జాబితా నుంచి తొలగిపోకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని, అర్హులైన ప్రతి ఒక్కరి పేర్లు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా కృషి చేయాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే పరిష్కరించేలా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందుబాటులో ఉండాలని,రాజ్యాంగబద్ధమైన ఓటు హక్కును కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, బీఎల్ఏలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

### పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ ..

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూలై 17.**

నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలనే డిమాండ్ తో ప్రజల మద్దతు కూడగట్టాలని, టీ ఎస్ సీ పీ ఎస్ ఈ యు ఆధ్వర్యంలో నిర్వహించనున్న జనజాగరణ బస్సు యాత్రకు మద్దతుగా స్థానిక ఓల్డ్ హైస్కూల్ జగిత్యాల్లో గోడ పత్రికను పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు యాల్ల అమర్నాథ్ రెడ్డి ఆవిష్కరించారు. టీ ఎస్ సి పి ఎస్ ఈ యు రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం స్థిత ప్రజ్ఞ గారు చేపట్టిన బస్సు యాత్ర తెలంగాణలోని అన్ని జిల్లాల గుండా జరుగుతుందని, మన జగిత్యాల జిల్లాలో ఈనెల 25, 26 తేదీలలో జన జాగరణ బస్సు యాత్రకు పెద్ద ఎత్తున ఉపాధ్యాయ ఉద్యోగులు హాజరై మద్దతు తెలిపాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ సిపిఎస్ ఈ యు నాయకులు గంగాధరి మహేష్, మహేష్ గౌడ్, భోగ శ్రీనివాస్, పి ఆర్ టి యు టి ఎస్ నాయకులు ఏవియన్ రాజు, వెంకటేశం, చంద్ర ప్రకాష్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, వసంత, శ్రీదేవి, విద్యాదేవి, పద్మ, అనుజ, మాధవి, రమాదేవి, విజయ, అనిల్ రావ్, శ్రీధర్, వెంకటేశ్వరరావు, పరమేశ్వర్, సునీల్, రాజ్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.



## వేములవాడలో 'ఏడాది మెయింటెనెన్స్' పేరుతో మోసమా?

- పోలీసులకు మెకానిక్‌ల సంఘం ఫిర్యాదు

**(నారు కట్ల మధు ప్రజా తీర్పు రాజన్న సిరిసిల్ల జిల్లా) జూల17**

వేములవాడ పట్టణంలో "దక్కన్ బైక్ సర్వీసెస్" పేరుతో వాహనాలకు ఏడాది మెయింటెనెన్స్ పేరుతో సభ్యత్వ రుసుము వసూలు చేస్తూ వినియోగదారులను మోసగిస్తున్నారని ఆరోపిస్తూ వేములవాడ టూ-వీలర్స్ మెకానిక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. సంఘం ప్రతినిధులు వేములవాడ అర్బన్ పోలీస్ఎ స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్‌కు అందజేసిన ఫిర్యాదులో, వాహనదారుల నుంచి ఏడాదికి రూ.1,000 సభ్యత్వ రుసుము తీసుకుని, మెకానిక్ చార్జీలు మినహా మిగతా విడిభాగాలకు మాత్రమే డబ్బులు చెల్లించాలని చెప్పడం ద్వారా ప్రజలను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. ఇటువంటి ప్రకటనలు వినియోగదారులను తప్పుదారి పట్టించే అవకాశం ఉందని ఆరోపించారు. అంతేకాకుండా, ఇలాంటి సభ్యత్వ పథకాల వల్ల వేములవాడ పట్టణంలో ఎన్నో ఏళ్లుగా జీవనోపాధి సాగిస్తున్న సుమారు 100 మంది ద్విచక్ర వాహన మెకానిక్ కుటుంబాలపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని సంఘం ఆందోళన వ్యక్తం చేసింది. సంబంధిత సంస్థకు అవసరమైన అనుమతులు ఉన్నాయా లేదా అనే అంశాన్ని పరిశీలించి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.

## చట్టాలపై అవగాహన ప్రతి ఒక్కరి బాధ్యత

### ధర్మపురి కోర్టు లీగల్ ఎయిడ్ కౌన్సిల్ జాజాల రమేష్

**( ఎలుక భగవాన్ యాదవ్,ప్రజాతీర్పు, ఎండపల్లి) జులై 17:**



ప్రతి పౌరుడు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ధర్మపురి కోర్టు లీగల్ ఎయిడ్ కౌన్సిల్ జాజాల రమేష్ పేర్కొన్నారు. అంతర్జాతీయ న్యాయ దినోత్సవం సందర్భంగా న్యాయవాది రమేష్ మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవల సంస్థ (డిఎల్ఎస్ఎ)ద్వారా ఆర్థికంగా బలహీనులు, చట్ట ప్రకారం అర్హులైన వారికి ఉచిత న్యాయ సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. అవసరమైన వారు జిల్లా న్యాయ సేవల సంస్థను సంప్రదించి న్యాయ సహాయాన్ని పొందాలని సూచించారు.న్యాయం ప్రతి పౌరుడి హక్కు చట్టాలపై అవగాహన ప్రతి ఒక్కరి బాధ్యత అని జాజాల రమేష్ అన్నారు.




## పార్టీ బలోపేతానికి అంకితభావంతో కృషి చేస్తా

- బాధ్యతలు అప్పగించిన కల్వకుంట్ల కవితకు రుణపడి ఉంటా: సలేంద్ర కొమరయ్య యాదవ్

**(దుర్గం నగేష్ ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), జూలై 17:**

తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలకు అనుగుణంగా పెద్దపల్లి నియోజకవర్గంలో గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అంకితభావంతో పనిచేస్తానని ఆ పార్టీ పెద్దపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ సలేంద్ర కొమరయ్య యాదవ్ తెలిపారు. నూతనంగా నియామకమైన సందర్భంగా పార్టీ నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సలేంద్ర కొమరయ్య యాదవ్ మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి నియోజకవర్గ ఇంచార్జ్ బాధ్యతలు అప్పగించిన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు ఎల్లవేళలా రుణపడి ఉంటానన్నారు. పార్టీ కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ గ్రామస్థాయి నుంచి సంస్థాగతంగా పార్టీని విస్తరించేందుకు కృషి చేస్తానని చెప్పారు. తనతో పాటు నియమితులైన ఇతర 22 నియోజకవర్గాల ఇంచార్జ్‌లకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, పార్టీ అభివృద్ధి కోసం అందరూ సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. సామాజిక న్యాయానికి కల్వకుంట్ల కవిత అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, మాటల్లోనే కాకుండా ఆచరణలోనూ దాన్ని అమలు చేస్తున్న నాయకురాలని కొనియాడారు. బీసీ వర్గాల హక్కులు, అభ్యున్నతి కోసం కవిత నిరంతరం కృషి చేస్తున్నారని, 23 నియోజకవర్గాల్లో 12 చోట్ల బీసీ నాయకులను ఇంచార్జ్‌లుగా నియమించడం ఆమె సామాజిక న్యాయంపై ఉన్న నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. అన్ని వర్గాలకు సముచిత ప్రాధాన్యం కల్పిస్తూ పార్టీని ముందుకు నడిపిస్తున్న ఆమె నాయకత్వంలో తెలంగాణ రక్షణ సేన మరింత బలోపేతం అవుతుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీ శంకరయ్య గౌడ్, శ్రీనివాస్ ముదిరాజ్, బొంకూరి సుభాష్, కాల్వల తిరుపతి, చిట్టుమల్ల హన్మండ్లు, చిలుక ఆనంద్, గడ్డం వెంకటేష్, ఎంచర్ల స్వామి, పిల్లి శివ, పల్లె శ్రీనివాస్, మేకల శ్రీనివాస్, రాజ్‌కుమార్ యాదవ్, విశ్వతేజు, కల్వల రవీందర్, రాజేందర్ తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.




## జర్నలిస్టుపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

### ఒత్తిళ్లకు లొంగొద్దని ప్రభుత్వానికి అఖిలపక్ష నాయకుల విజ్ఞప్తి

**(దుర్గం నగేష్ ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), జూలై 17**

జర్నలిస్టుపై దాడి ఘటనలో అధికార పార్టీ నేతల ఒత్తిళ్లకు లొంగకుండా నిందితులపై కఠిన కేసులు నమోదు చేసి, వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి జిల్లా అఖిలపక్ష నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. సుమన్ టీవీ ప్రతినిధి శ్రీకాంత్‌పై ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే ఔట్‌సోర్సింగ్ పేషెంట్ కేర్ సిబ్బంది దాడికి పాల్పడిన ఘటనను వారు తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో జర్నలిస్టులు నిర్భయంగా, స్వేచ్ఛగా తమ విధులు నిర్వహించే హక్కు కలిగి ఉన్నారని, వార్తా సేకరణలో ఉన్న మీడియా ప్రతినిధులపై దాడులు జరగడం అత్యంత ఆందోళనకరమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తారని, అలాంటి వారిపై దాడులు జరగడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని నాయకులు అభిప్రాయపడ్డారు. ఘటనకు బాధ్యులైన వారిని వెంటనే అరెస్టు చేసి, కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు బాధిత జర్నలిస్టుకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టుల భద్రతకు ప్రభుత్వం పూర్తి హామీ ఇవ్వాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మీడియాపై దాడులను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని, జర్నలిస్టుల స్వేచ్ఛను పరిరక్షించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. విలేకరుల సమావేశంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్, తెలంగాణ రక్షణ సేన నాయకులు సుభాష్, ప్రేమ్, మిట్టపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## యూట్యూబర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

### ఔట్‌సోర్సింగ్ పేషెంట్ కేర్ సిబ్బంది డిమాండ్

**(దుర్గం నగేష్, ప్రజా తీర్పు పెద్దపల్లి ) జూలై 17**




తమపై యూట్యూబర్ చేసిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమని, డబ్బులు డిమాండ్ చేస్తూ బెదిరింపులకు పాల్పడిన యూట్యూబర్ శ్రీకాంత్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఔట్‌సోర్సింగ్ పేషెంట్ కేర్ సిబ్బంది డిమాండ్ చేశారు. శుక్రవారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు తమ వాదనను వెల్లడించారు. ఇటీవల మయూర బార్ అండ్ రెస్టారెంట్‌లో తాము వ్యక్తిగతంగా ఉన్న సమయంలో యూట్యూబర్ శ్రీకాంత్, టీవీ ప్రతినిధులతో కలిసి అక్కడికి వచ్చి తమ అనుమతి లేకుండా ఫొటోలు, వీడియోలు చిత్రీకరించారని ఆరోపించారు. అనంతరం డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, ఇవ్వకపోతే సోషల్ మీడియాలో వీడియోలు, పోస్టులు వైరల్ చేస్తామని బెదిరించారని తెలిపారు. ఈ విషయాన్ని ఆసుపత్రి సూపరింటెండెంట్ దృష్టికి తీసుకెళ్లామని, ఘటన జరిగిన రోజు తాము విధుల్లో లేమని వివరించినప్పటికీ తమ వాదనను పట్టించుకోకుండా అసభ్య పదజాలంతో దుర్భాషలాడినట్లు పేర్కొన్నారు. సమస్యను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకునేందుకు రబ్బాని టీ స్టాల్ వద్ద చర్చకు ఆహ్వానించగా, అక్కడ మాటామాటా పెరిగి వాగ్వాదం చోటుచేసుకుందని తెలిపారు. ఈ సందర్భంగా తమ సహోద్యోగిని కులం పేరుతో దూషించడంతో తోపులాట జరిగిందని వెల్లడించారు. డబ్బులు డిమాండ్ చేయడం, బెదిరింపులకు పాల్పడడం, కులం పేరుతో అవమానించడం వంటి చర్యలకు పాల్పడిన యూట్యూబర్ శ్రీకాంత్‌పై సంబంధిత అధికారులు, యాజమాన్యం వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. విలేకరుల సమావేశంలో జక్కుల రాకేష్, జంగా కుమార్, ముక్కెర రాజేందర్, కుమార్ యాదవ్, ఎల్పుల అనిల్, కందుల అఖిల్, కొండి సతీష్, పెడిపల్లి సాయిరాం, శేఖర్, క్యాతం శివ, కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**(వి వెంకటేష్ ప్రయా తీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) జులై 17**



జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా ప్రజలకు అందించిన ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపాలిటీలోని 4వ వార్డులో మందమర్రి మండల తహసిల్దార్ సతీష్ కుమార్, డి.సి.సి. ప్రతినిధి రఘునాథ్ రెడ్డి లతో కలిసి, మందమర్రి మున్సిపాలిటీలోని 19వ వార్డులో మండల తహసిల్దార్ తో కలిసి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజ్ ప్రక్రియను భారత ఎన్నికల సంఘం ఆగస్టు 3వ వరకు పొడిగించిందని, జిల్లాలో ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ త్వరగా పూర్తి చేసే విధంగా ప్రత్యేక చొరవ తీసుకోవాలని అధికారులకు సూచించారు. బూత్ స్థాయి అధికారులు ఓటర్లకు అందించిన ఎన్యుమరేషన్ ఫారాల సేకరణలో బూత్ స్థాయి ఏజెంట్లు అధికారులకు సహకరించాలని తెలిపారు. నింపిన ఫారాలలోని వివరాలను బూత్ స్థాయి అధికారులు ఎప్పటికప్పుడు బి.ఎల్.ఓ. యాప్ లో స్పష్టంగా నమోదు చేయాలని, అర్హత గల ఓటర్లు స్వయంగా ఆన్ లైన్ లో వివరాలు నమోదు చేయడంపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమంలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చేపట్టాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి కొనసాగుతున్న అదనపు గదులు, భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించారు. విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. వర్షాకాలం అయినందున అంటువ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై విద్యార్థులకు వివరించాలని, భోజనానికి ముందు తప్పనిసరిగా చేతులు శుభ్రం చేసుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలను ఇంటర్మీడియట్ కు ఆధునికరించడం జరిగిందని, విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గిరిజన సమాఖ్య మహాసభలను జయప్రదం చేయండి

- గిరిజన సమాఖ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుగులోత్ రామ్చందర్

**(పానకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు) జులై 17**



టేకులపల్లి: జులై 18,19 న పాల్వంచ లో జరిగే మహా ప్రదర్శన. బహిరంగ సభలను జయప్రదం చేయాలని తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుగులోత్ రామ్ చందర్. అన్నారు గిరిజన వ్యతిరేక విధానాలపై పోరాటాలకు ఈ సభలు నంది కావాలి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ కేంద్రంగా నిర్వహించనున్న తెలంగాణ గిరిజన సమాఖ్య 3వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథులు అఖిలభారత అది వాసి మహాసభ ఇన్చార్జ్ అని రాజా. అఖిలభారత ఆదివాసి మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి పశుపతి కోల్ సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని. సాంబశివరావు సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె షాబీర్ పాషా రాష్ట్ర గిరిజన సమాఖ్య అధ్యక్షులు అజ్మీర రామ్ మూర్తి రాష్ట్ర గిరిజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్ పాల్గొంటారు. ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాట గళం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలబిస్తున్న గిరిజన వ్యతిరేక ప్రజా వ్యతిరేక విధానాలపై ఈ మహాసభల వేదికగా గళ మెత్తలాని గిరిజనుల హక్కుల సాధన కోసం వారి సమస్యల పరిష్కారం కోసం రాబోయే రోజుల్లో చేపట్టబోయే ఉమ్మడి పోరాటాలకు ఈ3వ రాష్ట్ర మహాసభలు నాంది కావాలని గిరిజన హక్కుల కొరకు ఈ మహాసభల్లో గిరిజన బిడ్డలు ప్రజాస్వామ్యవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని రామ్ చందర్ కోరారు.



# రహదారి నిర్మాణ పనులు వేగవంతం చేయాలి:

- జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా
- అభివృద్ధి పనులలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా శ్రద్ధ వహించాలి..

**(రవీందర్, ప్రజా తీర్పు హుస్నాబాద్) జులై 17**

అభివృద్ధి పనులలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా పేర్కొన్నారు.కొత్తపల్లి నుండి హుస్నాబాద్ వరకు నాలుగు వరుసల రహదారి నిర్మాణ పనులను వేగవంతం చేయడంతో ఆయా గ్రామాల ప్రజలకు వాహనదారులు ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి, చిన్న ముల్కనూరు గ్రామాల గుండా జరుగుతున్న రహదారి నిర్మాణ పనులను శుక్రవారం జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా పరిశీలించారు.ఈ సందర్భంగా రహదారి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు,సంబంధించిన భూ సర్వే,అలైన్మెంట్ పనులను పరిశీలించారు.ఫేజ్-1 కింద కొత్తపల్లి నుంచి సుందరగిరి వరకు చేపట్టనున్న రహదారి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.రహదారి నిర్మాణంలో భాగంగా ఆయా గ్రామాలలో రోడ్డుకు అడ్డుగా వచ్చే నివాస గృహాలకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంటే ప్రత్యామ్నాయంగా బైపాస్ మార్గాల ఏర్పాటు సాధ్యమా?అనే అంశాలపై సమగ్రంగా పరిశీలించాలని అధికారులకు సూచించారు.అవసరమైతే గ్రామ సభలు నిర్వహించి స్థానిక ప్రజల అభిప్రాయాలు సేకరించి,అందుకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని రహదారి పనులు చేపట్టాలని,భూఅసర్వే పనులను త్వరితగతిన పూర్తి చేసి నిర్మాణ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని అధికారులకు ఆదేశించారు.అభివృద్ధి పనులు చేపడుతూనే ప్రజల ఇళ్లకు,జీవన విధానానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా వారి వెంట అడిషనల్ రెవెన్యూ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి,ఆర్డీఓ షర్మిల,చిగురుమామిడి తహసీల్దార్ కనకయ్య,ఆర్అండ్ బి డీఈ కిరణ్,ఏఈ సురేష్తో పాటు సంబంధిత శాఖల అధికారులు,తదితరులున్నారు.

## ఈ-20పై కోర్టుకెళ్తాం.. లోకల్ సర్కిల్స్ సర్వేలో 45% వాహనాల ఓనర్ల అభిప్రాయం

### ఇథనాల్ పెట్రోల్తో ఇంజిన్ లో సమస్యలు వస్తున్నాయని వెల్లడి

ఈ-20 పెట్రోల్ మీద అత్యధిక వాహనదారులు పరిహారం కోరేందుకు కోర్టులకు వెళ్తామంటున్నారు. లోకల్ సర్కిల్స్ సర్వే నిర్వహించిన తాజా అధ్యయనంలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. ఈ-20 పెట్రోల్ వల్ల తమ వాహనం దెబ్బతింటోందని.. ఇంజిన్ లో సమస్యలు, మైలేజీ తగ్గిపోవడం లాంటి ప్రధాన సమస్యలు ఎదురవుతున్నట్టు వాహనదారులు వాపోతున్నారని ఈ సర్వే తెలిపింది. ఇందులో సగం మంది వరకు పరిహారం కోసం వినియోగదారుల ఫోరంను ఆశ్రయించడానికి రెడీ అవుతున్నట్టు ఈ సర్వే చెప్పుకొచ్చింది.



## సూర్యాపేట మున్సిపాలిటీలో పదివేల మంది మహిళకు ఉచితంగా కుట్టు శిక్షణ

- టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) జూలై 17**

సూర్యాపేట మండలంలోని బాలెంల గ్రామంలో మదర్ ఇండియా సేవా సంస్థ ఆధ్వర్యంలో 150 మంది మహిళలకు కుట్టు శిక్షణ పూర్తి చేసిన సందర్భంగా వారికి సర్టిఫికెట్ల కోసం తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి తన సొంత ఖర్చులతో 90,000/- చెక్కును మదర్ ఇండియా నిర్వాహకులు బొజ్జ సంధ్యారెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా పటేల్ రమేష్ రెడ్డి నివాసం జరిగిన కార్యక్రమంలో 108 మంది మహిళలకు కుట్టు శిక్షణ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత రెండు దశాబ్దాల నుండి స్ప్రెడ్ ఇండియా ద్వారా సూర్యాపేట నియోజకవర్గం లో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, సూర్యాపేట నియోజకవర్గంలోని అనేక గ్రామాలలో వాటర్ ప్లాంట్ ల నిర్మాణం, ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతులు, టాయిలెట్స్ నిర్మాణం, బెంచీలు కంప్యూటర్ ల్యాబ్ లు, సైన్స్ ల్యాబ్ ల నిర్మాణం కోసం తమవంతు సహాయం చేస్తున్నామని చెప్పారు. సూర్యాపేట మున్సిపాలిటీ లోని వార్డులలో కుట్టు శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేసి పదివేల మంది మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణను అందించి, స్వయం ఉపాదిని అందజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వెలుగు వెంకన్న, కౌన్సిలర్ లు జ్యోతి కరుణాకర్, నామ అరుణ, బైరబోయిన శ్రీనివాస్, పిల్లల రమేష్ నాయుడు,పాలగాని కృష్ణ, కోడి శిరీష, బాలెంల సర్పంచ్ మమత నగేష్ కాంగ్రెస్ నాయకులు వల్దాసు దేవేందర్, ధర్మా నాయక్, తండు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సూర్యాపేటలో ప్రధానమంత్రి విశ్వకర్మ లబ్ధిదారులకు ఒక రోజు మార్కెటింగ్ అవగాహన కార్యక్రమం

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) జూలై 17**




సూర్యాపేట: సూర్యాపేట జిల్లా కేంద్రంలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి కార్యాలయం, హైదరాబాద్ సమన్వయంతో ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం లబ్ధిదారుల కోసం మార్కెటింగ్, బ్రాండింగ్పై ఒక రోజు అవగాహనకార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో లబ్ధిదారులకు మార్కెటింగ్, ఆర్థిక అక్షరాస్యత, ఈ-వాణిజ్యం, వ్యవస్థాపకత అభివృద్ధి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. వ్యాపార అభివృద్ధికి అవసరమైన మార్కెటింగ్ విధానాలు, ఉత్పత్తుల ప్రచారం, డిజిటల్ వాణిజ్యం, ఆర్థిక నిర్వహణ, స్వయం ఉపాధి అవకాశాలపై నిపుణులు విలువైన సూచనలుఅందించారు.ఈ కార్యక్రమంలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి కార్యాలయం, హైదరాబాద్ సహాయ సంచాలకులు నవీన్ కుమార్, జిల్లా పరిశ్రమల కేంద్రం ప్రధాన నిర్వాహకులు భారతి, వ్యవస్థాపకత అభివృద్ధి కేంద్రం మేనేజర్ నరేష్, సహాయ మేనేజర్లు రాజు, ప్రసాద్, భారతీయ స్టేట్ బ్యాంకు ప్రాంతీయ కార్యాలయ మేనేజర్ ప్రవీణ్, డొమైన్ నిపుణులు శ్రీ యశ్వంత్, శ్రీ వీరేందర్, భాగ్యరెడ్డి, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## బండపల్లి బడిలో పంతుల గలాటా.. పోలీసులకు పరస్పర ఫిర్యాదు

**(నారు కట్ల మధు ప్రజా తీర్పు రాజన్న సిరిసిల్ల జిల్లా) జూలై 17**

తరగతి గదిలో భావి భారతాన్ని నిర్మించాల్సిన ఉపాధ్యాయులే కయ్యానికి కాలు తీయడం విమర్శలకు తావిస్తోంది. సీనియర్ ని కాదని జూనియర్ కి బాధ్యతలు అప్పగిస్తున్నారని ఏడాదికాలంగా ఉపాధ్యాయుల మధ్య నెలకొన్న వివాదం చిలికి చిలికి గాలి వానల మారి చివరకు గలాటకు దారితీసింది. చందుర్తి మండలం బండపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు, సీనియర్ ఉపాధ్యాయుడు మధ్య నెలకొన్న వివాదం శుక్రవారం తారస్థాయికి చేరి ఒకరిపై ఒకరు చేయి చేసుకోవడం తో ఘర్షణ వాతావరణం నెలకొంది. ఇరు వర్గాల ఫిర్యాదుతో ఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై రమేష్ విచారణ చేపట్టారు.



## రోడ్డు,డ్రైనేజీ నిర్మానాలు చేయాలని ఎమ్మెల్యే నాయిని కి వినతి

**నర్సంపేట జూలై 17 ప్రజా తీర్పు**

హంటర్ రోడ్డు లోని దుర్గాదేవి పెరుక కాలనీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణాలు కమిటీ సభ్యులు వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి కి శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి శాలువా తో సన్మానం చేయడం జరిగింది. కాలనీ డ్రైనేజీ, సీసీ రోడ్డు నిర్మాణం చేయాలని కోరుతూ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కి మెమోరండం సమర్పించడం జరిగింది. దీనికి స్పందించిన ఎమ్మెల్యే వారం రోజుల్లో పనులు చేపట్టడాని కి కృషి చేస్తానని హామీ ఇవ్వ డం జరిగింది.ఈ కార్యక్రమం లో పెరుక కాలనీ కమిటీ అధ్య క్షులు తిప్పని రాజయ్య,ప్రధాన కార్యదర్శి గోళ్ళసంపత్,సభ్యులు అనంతుల రమేష్ గౌడ్, హన్మకొం డ 59 వ డివిజన్ ఓబీసీ దొంగరి శ్రీనివాస్, పెరికే కుటుంబ పర పతి సంఘం హన్మకొండ అధ్య క్షులు బేడిదే అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి బెడద వెంకన్న,బోలుగొడ్డు గోపి, నల్లెల రాజేందర్,మెట్టు చంద్రమౌళి, సిఎచ్. సారంగం పాల్గొన్నారు.

# పెద్దమ్మతల్లి ఆశీస్సులు ముదిరాజ్ కుల బాంధవులకు ఉండాలి

- పెద్దమ్మతల్లి బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న.
- మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్

**నర్సంపేట జూలై 17 ప్రజా తీర్పు**



నర్సంపేట సరోజినీదేవి రోడ్డు ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ముదిరాజ్ ల ఇలవేల్పు శ్రీ పెద్దమ్మ తల్లీ బోనాలు వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరై పెద్దమ్మ తల్లి అమ్మవారికీ ప్రత్యేక పూజలు నిర్వహించిన నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్, టీపీసీసీ సభ్యులు పెండెం శ్రీలక్ష్మీరామానంద్ అనంతరం నర్సంపేట సరోజినీదేవి రోడ్డు ముదిరాజ్ సంఘ కమిటీ సభ్యులు కుల బాంధవులు మున్సిపల్ చైర్ పర్సన్ టీపీసీసీ సభ్యులు పెండెం శ్రీలక్ష్మీరామానంద్ ను ఘనంగా శాలువాలతో సత్కరించారు.. ఈ సందర్భంగా చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్ మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి అమ్మవారి చల్లని ఆశీస్సులు ముదిరాజ్ సంఘ కుల బాంధవుల కుటుంబ సభ్యులపై ఎల్లవేళల ఉండాలని కోరుకుంటున్నామన్నారు, నర్సంపేట శాసన సభ్యులు పెద్దలు దొంతి మాధవరెడ్డి ని కలిసిన సరోజినీదేవి రోడ్డు ముదిరాజ్ సంఘ బాధ్యులు పెద్దమ్మ తల్లి ఆలయ ఆవరణలో కమిటీ హాల్ నిర్మాణం చేపట్టాలని కోరాలని తప్పక నిర్మాణం చేపడతానని శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి హామీ ఇచ్చారన్నారు త్వరలోనే నిర్మాణ పనులు చేపట్టి పూర్తి చేస్తామని తెలిపారు, గతంలో సరోజినీదేవి రోడ్డు ముదిరాజ్ సంఘానికి 10 లక్షల రూపాయలతో కమిటీ హాల్ నిర్మాణం తోపాటు పెద్దమ్మ తల్లి ఆలయంలో బోర్ వేయించడం వంటి అనేక అభివృద్ధి పనులను చేయించిన ఘనత ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కే దక్కుతుందన్నారు ముదిరాజ్ కుల బాంధవులను కంటికి రెప్పల కాపాడుకునే బాధ్యత తమపై ఉందని రానున్న రోజుల్లో ముదిరాజ్ సంఘానికి కావలసిన అభివృద్ధి పనులకు కృషి చేస్తామని అన్నారు.. ఈకార్యక్రమంలో సరోజినీ దేవి రోడ్డు ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కొలువుల వెంకటేశ్వర్లు, బొట్టు పెద్దమనిషి సొసైటీ డైరెక్టర్ కీసరి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ ములుకల వినోద-సాంబయ్య, సీనియర్ నాయకుడు మాజీ ఎంపీటీసీ కాట ప్రభాకర్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ములుకల మనీష్, పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి మోటం రవి, కాట రఘు, కిసరి రాంబాబు, కాట రాహుల్, కాట అఖిల్, ఉప్పుల షాలోమ్, చీకటి శివమణి, కిసరి భార్గవ్, ముదిరాజ్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..



## నూతన వస్త్ర పుష్పాలంకరణ కార్యక్రమంలో చిన్నారి చైత్రికను ఆశీర్వాదిచిన జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్

**నర్సంపేట జూలై 17 ప్రజా తీర్పు**

వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట మండలం ఖాధర్ పేట గ్రామంలో శుక్రవారం బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి మరియు పాత్రికేయ మిత్రులు కూస సుదర్శన్ - సరిత ల కనిష్ట పుత్రిక చైత్రిక నూతన వస్త్ర పుష్పాలంకరణ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్, వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య లు పాల్గొని చిన్నారి చైత్రికను సుఖసంతోషాలతో నిండు నూరేండ్లు సంతోషంగా చల్లగా ఉండాలని ఆశీర్వాదిచారు. ఈ కార్యక్రమంలో వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య, బీసీ సంక్షేమ సంఘం నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, తెలంగాణ ఉద్యమ నాయకులు మేడిద లక్ష్మణ్ లు పాల్గొన్నారు.

# విజయవంతమైన సులభ్ కాంట్రాక్ట్ కార్మికుల ధర్నా (IFTU)

- సింగరేణి సులబ్ కార్మికులకు హక్కులు అమలు చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరిక

**(దండే భూమన్న ప్రజా తీర్పు మంచిర్యాల జిల్లా ప్రతినిధి) జూలై 17**




సింగరేణి సులభ్ వర్కర్స్ యూనియన్ ( ఐ ఎఫ్ టి యు) ఆధ్వర్యంలో సింగరేణి సులబ్ కార్మికులకు హక్కులు సౌకర్యాలు అమలు చేయాలని ఈరోజు సింగరేణి హెడ్ ఆఫీస్ ముట్టడి కార్యక్రమం చేపట్టడం జరిగింది. అనంతరం +.వీ పర్సనల్ ×/= అజయ్ గారికి మెమోరండం జరిగింది. ఈ సందర్భంగా టి. శ్రీనివాస్ ( ×ఖీఖ) భారత కార్మిక సంఘాల సమాఖ్య జాతీయ ప్రధాన కార్యదర్శి ముట్టడి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం అనేక సంవత్సరాలుగా సులువు కార్మికులకు తీవ్రమైనటువంటి అన్యాయం చేస్తుంది అన్నారు చట్టం ప్రకారం రావలసిన హక్కులు రాకుండా సులభ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సంస్థ అడ్డుపడుతుంటే సింగరేణి యాజమాన్యం కూడా హక్కులు ఇవ్వకుండా సులభ్ సంస్థతో పాటే కార్మికులను మోసం చేస్తోంది. సింగరేణిలో ఇతర కాంట్రాక్ట్ కార్మికులకు అమలు చేసిన హక్కులను కూడా అమలు చేయడం లేదు అన్నారు. ఉత్తరంగా సంస్థల్లో ఇంత అన్యాయం జరుగుతుంటే సింగరేణి యాజమాన్యం ఏం చేస్తున్నట్లు అని ప్రశ్నించారు. కర్మచారి కాంట్రాక్ట్ కార్మికులకు ఉజ్వల్ శానిటైజేషన్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సంస్థ ఈ కార్మికులకు ఈఎస్ఐ పిఎఫ్ బోనస్ అమలు చేస్తామని ముందుకు వచ్చిన సంస్థకు సింగరేణి యాజమాన్యం టెండర్ ఇవ్వడం లేదు. సులోపు సమస్త సింగరేణి అధికారులకు అనుసరణలో సంవత్సరానికి మూడు కోట్ల రూపాయలను కొల్లగొడుతుంటే చూస్తూ ఊరుకుంటున్నారు కానీ ఆరుగాలం కష్టపడి దుర్గంధం మధ్యల జీవిస్తూ మరుగుదొడ్లు కడిగే కార్మికులకు న్యాయంగా చట్టబద్ధంగా రావాల్సిన హక్కులు కల్పించడంలో విఫలం అవుతున్నారు అన్నారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం సులభ్ కార్మికులకు ఈఎస్ఐ, ఈపీఎఫ్, బోనస్, పంజాబ్ నేషనల్ బ్యాంక్ ద్వారా ప్రమాద భీమా, అలాగే వృత్తి సంబంధమైన వ్యాధులతో సహజ మరణం చెందుతే 20 లక్షల ఎక్స్ గ్రేషియా, అమలు చేయాలి శిథిలావస్థలో ఉన్న సులభ్ కాంప్లెక్స్ ల ను రిపేర్ చేయాలి, ఈ డిమాండ్లను అమలు చేయకపోతే సింగరేణి వ్యాప్తంగా అన్ని జి.ఎం అవసరం ఉందో నిరసన కార్యక్రమాలు చేపట్టి హైదరాబాద్ లోని సిఎం.డీ కార్యాలయాన్ని ముట్టడిస్తాం సింగరేణి యాజమాన్యం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జె సీతారామయ్య ( +ూదీఖూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, డి బ్రహ్మానందం (×ఖీఖ,) సింగరేణి సులభ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ వెంకన్న (ూజజఔఖ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ూజజఔఖ రాష్ట్ర ఉపాధ్యక్షులు గౌని నాగేశ్వరరావు, బందు అశోక్, ఎం.డి జాఫర్ ( ఐ ఎఫ్ టి యు) రాష్ట్ర సహకార దర్శి, తాళ్లపల్లి శ్రీనివాస్, బెల్లంపల్లి రీజియన్ అధ్యక్షులు ఎన్. సంజీవ్ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి రాష్ట్ర నాయకులు మంతెన లక్ష్మయ్య శివరాత్రి భూమయ్య, వెంకటేష్. మహేశ్వరి, ఈశ్వరి విజయ,, తదితరులు పాల్గొన్నారు.



# మైనర్ డ్రైవింగ్‌పై సూర్యాపేట పోలీసుల ప్రత్యేక నిఘా

### వాహనాలు తనిఖీ చేసిన పట్టణ పోలీసులు

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) జూలై 17**

సూర్యాపేట పట్టణ పోలీస్ పరిధిలోని 60 ఫీట్ల రోడ్డులో ఈరోజు (శుక్రవారం) పోలీసులు ముమ్మర వాహన తనిఖీలు నిర్వహించారు. పట్టణ ఎస్ఐ రత్నం ఆధ్వర్యంలో జరిగిన ఈ తనిఖీల్లో ముఖ్యంగా మైనర్ డ్రైవింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రత్నం గారు మాట్లాడుతూ.. పట్టణంలో మైనర్లు (వయసు నిండని పిల్లలు) బైక్‌లు, ఇతర వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా వాహనాలు నడుపుతూ పట్టుబడిన మైనర్లకు, వారి తల్లిదండ్రులకు పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చారు. డ్రైవింగ్ లైసెన్స్ లేని మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరం అన్నారు. మైన ర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై మోటారు వాహనాల చట్టం ప్రకారం భారీ జరిమానాలు, చట్టపరమైన చర్యలు ఉంటాయి అన్నారు. పిల్లల ప్రాణాలను ప్రమాదంలో పడేయవద్దని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. పట్టణంలో రోడ్డు ప్రమాదాల నివారణకు, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే వాహనాలను సీజ్ చేస్తామని ఎస్ఐ రత్నం గారు హెచ్చరించారు.



# సర్ ప్రక్రియను వేగవంతం చేయాలి - జిల్లా కలెక్టర్ మను చౌదరి

**(వినోద్, ప్రజా తీర్పు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా) జులై 17**

ప్రత్యేక సమగ్ర సవరణ (సర్ ) ప్రక్రియలో బిఎల్వోలు నిర్వహిస్తున్న ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, స్వీకరణ వేగవంతం చేయాలని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి బిఎల్ఓ లకు సూచించారు. శుక్రవారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని అల్వాల్ మండలంలోని 9వ నంబరు పోలింగ్ స్టేషన్ దగ్గర నిర్వహిస్తున్న సర్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ మను చౌదరి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బి ఎల్ వో లు ఎన్యుమరేషన్ ఫారాలను ఇవ్వడంలోనూ అదే విధంగా పూరించిన ఫారాలను తీసుకోవడంలోనూ పూర్తి బాధ్యతగా వ్యవహరించాలన్నారు ఫారాలు పూరించడంలో ఓటర్ల సందేహాలను నివృత్తి పరుస్తూ వారికి అవగాహన కల్పించాలన్నారు. సర్ ప్రక్రియను వేగవంతం చేస్తూనే తీసుకున్న ఫారాలను వెంటవెంటనే డిజిటలైజ్ చేయించాలని బిఎల్ఓ లను ఆదేశించారు. తీసుకున్న ఫారాల డిజిటలైజ్ ఏవిధంగా చేస్తున్నారని ప్రత్యక్షంగా పరిశీలించారు. అందుబాటులో లేని ఓటర్ల వివరాలను సూపర్వైజర్లకు అందించాలని బిఎల్ఓ లను ఆదేశించారు. రోజువారీ టార్గెట్ ను ఏ విధంగా పూర్తి చేయాలో అవసరమైన సలహాలు సూచనలు కలెక్టర్ బిఎల్ఓలకు ఇచ్చారు.



## మృతుడి కుటుంబానికి అండగా కాంగ్రెస్ నేతలు.. మైనంపల్లి హనుమంతరావు ఆదేశాలతో ఆర్థిక సాయం

**(వినోద్, మల్కాజిగిరి,మేడ్చల్ జిల్లా) జులై 17**

మేడ్చల్ జిల్లా, మల్కాజ్‌గిరి నియోజకవర్గం: మాజీ ఎమ్మెల్యే శ్రీ మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు 187వ డివిజన్ పరిధిలోని కాకతీయనగర్ వాజ్‌పేయి నగర్ ప్రాంతానికి చెందిన తిమ్మాపురం రాకేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు ఆయన కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సీహెచ్ కపిలేశ్వర్ చేతుల మీదుగా మృతుడి కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందజేశారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా మల్కాజ్‌గిరి సర్కిల్ అధ్యక్షుడు రొట్టెల ధరన్ కుమార్ మాదిగ మాట్లాడుతూ, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ప్రజాసేవా స్ఫూర్తితోనే ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడం కాంగ్రెస్ పార్టీ బాధ్యతగా భావిస్తోందన్నారు. ప్రజలు ఎలాంటి కష్టాల్లో ఉన్నా వారి వెంట నిలబడి సహాయ సహకారాలు అందించడం పార్టీ సంప్రదాయమని, భవిష్యత్తులో కూడా ఇదే సేవా భావంతో ముందుకు సాగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్‌గిరి ఇన్‌చార్జి లక్ష్మీకాంత్ రెడ్డి, బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ బి.కె. శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షుడు యూసుఫ్, వర్కింగ్ ప్రెసిడెంట్ బాలరాజ్ యాదవ్, సీనియర్ నాయకులు గిరి యాదవ్, బుల్లెట్ శ్రీనివాస్, అరవరాజు మనోజ్ చారితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొని మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# నిరాశపరిచిన రిలయన్స్.. క్యూ1లో 22 శాతం తగ్గిన ప్రాఫిట్

### రూ.20,946 కోట్లకు పరిమితం

చమురు నుంచి టెలికాం వరకు సేవలు అందిస్తున్న రిలయన్స్ ఇండస్ట్రీస్ నిరాశాజనక ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. జూన్‌తో ముగిసిన మూడు నెలల కాలానికిగాను సంస్థ రూ.20,946 కోట్ల కన్సాలిడేటెడ్ లాభాన్ని నమోదుచేసుకున్నది. కిందటేడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.26,994 కోట్ల లాభంతో పోలిస్తే 22 శాతం తగ్గుదల నమోదు చేసుకున్నది. ఏషియన్ పెయింట్స్‌లో షేర్లను విక్రయించడంతో ఒకేసారి భారీగా రూ.8,942 కోట్ల ఆదాయం సమకూరడంతో గతేడాది రికార్డు స్థాయి లాభాలను ఆర్జించిది సంస్థ. చమురు నుంచి కెమికల్స్, టెలికాం రంగాలు అంచనాలకుమించి రాణించడం వల్లనే ఈ మాత్రమైన లాభాలను నమోదు చేసుకున్నట్టు వెల్లడించింది.

# సుడా రేసులో అసంపల్లి

- తెలంగాణ, ఢిల్లీ నేతలతో లాబీయింగ్
- అనేక క్రీడా స్వచ్ఛంద సంస్థలతో సంబంధాలు కలసి రానున్న 'కులం' కార్డు

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) జూన్ 17**



శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (సుడా) చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పదవి కాలం ముగియడంతో ఆ పీఠాన్ని దక్కించుకునేందుకు పలువురు కాంగ్రెస్ నేతలు తమ వంతు ప్రయత్నాలు ఆరంభించారు. ఓవైపు పార్టీకి చేసిన సేవలను ఏకరువు పెడుతూనే, మరోవైపు టిపిసిసి, ఏఐసిసి నేతలతో సంబంధాలు ఉన్న మంత్రుల ద్వారా లాబీయింగ్ నిర్వహిస్తున్నారు. ఇప్పటికే ఈ పదవిని ఒక పర్యాయం నిర్వహించిన కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మరోసారి రెన్యువల్ కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా సీనియర్ కాంగ్రెస్ నేత , ఆసంపల్లి లక్ష్మి ఫౌండేషన్ చైర్మన్, మంత్రి శ్రీధర్ బాబు అనుచరుడు ఆసంపల్లి శ్రీనివాస్ సుడా చైర్మన్ పదవిపై కన్నేశారు.ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి కూడా తనవంతు ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే ఇప్పటికే ఒకసారి సుడా చైర్మన్ గా పనిచేసిన కోమటిరెడ్డి నరేందర్ రెడ్డికి తిరిగి పదవి కట్టబెట్టద్దని, పార్టీ ప్రయోజనాల దృష్ట్యా కొత్తవారికి అవకాశం కల్పించాలని పలురు కాంగ్రెస్ నేతలు కోరుతున్నారు. మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఆసంపల్లి శ్రీనివాస్ శ్రీధర్ బాబు అనుచరుడే కాకుండా,ఉమ్మడి జిల్లాకు చెందిన మంత్రులు పొన్నం ప్రభాకర్ , అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లకు సన్నిహితుడిగా కాంగ్రెస్ శ్రేణుల్లో సుపరిచితుడు. ఇదే కారణంగా కరీంనగర్ నివాసి అయిన ఆసంపల్లి శ్రీనివాస్ కు సుడా చైర్మన్ పదవి దక్కుతుందనే ధీమాను అతని అనుచరులు వ్యక్తం చేస్తున్నారు.అసంపల్లి శ్రీనివాస్ కు పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తోనూ సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. శ్రీనివాస్ గత పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపెల్లి కాంగ్రెస్ టికెట్ ఆశించినప్పటికీ వివిధ సామాజిక సమీకరణల కారణంగా టికెట్ దక్కలేదు. సీనియర్ వాలీబాల్ అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులుగా , సైక్లింగ్ అసోసియేషన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులుగా , తెలంగాణ షార్ట్ ఫిలిం మేకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా గౌరవాధ్యక్షులుగా ఆసంపల్లి శ్రీనివాస్ కొనసాగుతున్నారు . గత పార్లమెంటు,అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం ఆయన తీవ్రంగా కృషి చేశారు . ఆసంపల్లి లక్ష్మి ఫౌండేషన్ ద్వారా కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో అనేక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూ వస్తున్నారు. అసంపల్లి శ్రీనివాస్ కు సీఎం రేవంత్ రెడ్డి తోపాటు ఢిల్లీ పెద్దల ఆశీస్సులు ఉన్నట్లు సమాచారం. అందరి ఆశీస్సులతో తనకు శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ పదవి దక్కుతుందని ధీమాతో అసంపల్లి శ్రీనివాస్ ఉన్నారు.

## దొంగ బాస్‌లతో జాగ్రత్త.. నయా సైబర్ మోసంపై కంపెనీలను హెచ్చరించిన సెబీ

మార్కెట్స్ రెగ్యులేటర్ సెబీ శుక్రవారం తమ నియంత్రణలో ఉన్న కంపెనీలను, స్టాక్ మార్కెట్లలో నమోదైన సంస్థలను హెచ్చరించింది. 'బాస్ స్కామ్'గా పిలువబడుతున్న సైబర్ మోసాలపై అప్రమత్తం చేసింది. అక్రమార్కులు తమకు తాము ఆయా కంపెనీలకు సీఈవో/ఎండీ, ఇతర సీనియర్ అధికారులుగా చెప్పుకొని.. కింది స్థాయి ఉద్యోగులను నగదు పంపించమని ఆదేశాలు చేస్తుండటం ఇటీవలికాలంలో పెరుగుతున్న నేపథ్యంలోనే సెబీ పైవిధంగా స్పందించింది. ఇలాంటి మోసగాళ్ల విషయంలో జాగ్రత్తగా ఉండాలని భారతీయ సైబర్ క్రైం కో-ఆర్డినేషన్ సెంటర్ నుంచి అలర్టులు రావడంతో సెబీ పలు సూచనలు చేసింది.



# మల్కాజ్‌గిరిలో కాంగ్రెస్ ఎస్సీ విభాగం సమీక్షా సమావేశం

- పార్టీ బలోపేతానికి క్షేత్రస్థాయిలో పనిచేయాలని పిలుపు

**(వినోద్, ప్రజా తీర్పు, మల్కాజిగిరి, మేడ్చల్ జిల్లా) జులై 17**

మేడ్చల్ జిల్లా మల్కాజ్‌గిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం కాంగ్రెస్ ఎస్సీ విభాగానికి సంబంధించిన కమిటీ సభ్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మేడ్చల్ మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఇన్‌చార్జి, టీపీసీసీ రాష్ట్ర ఎస్సీ విభాగం వైస్ చైర్మన్ డాక్టర్ గడ్డం శ్రీనివాస్, జిల్లా ఎస్సీ విభాగం చైర్మన్ కావలి చంద్రయ్య హాజరై పార్టీ బలోపేతంపై దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన కమిటీ సభ్యులకు వారి బాధ్యతలు, పార్టీ లక్ష్యాలు, సంస్థాగత విధానాలపై అవగాహన కల్పించారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రతి ఇంటికి చేరవేయాలని నాయకులకు సూచించారు. త్వరలో నిర్వహించనున్న జిల్లా స్థాయి సమావేశానికి సంబంధించిన వివరాలను కూడా కమిటీ సభ్యులకు తెలియజేస్తూ, పార్టీ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో విజయవంతం చేసేందుకు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగ విలువల పరిరక్షణ, సామాజిక న్యాయం, ఎస్సీ వర్గాల అభ్యున్నతే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. ఈ సమావేశంలో మల్కాజ్‌గిరి కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బి.కె. శ్రీనివాస్, బి-బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, మంథా భాస్కర్, ధరణ్, నవీన్తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఎస్సీ విభాగం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కీలక రంగాల్లోకి ఐరన్ ఓర్



కీలక రంగాల సూచీకి ఐరన్ ఓర్ ఉత్పాదకతనూ కేంద్ర ప్రభుత్వం జత చేసింది. దీంతో దేశ ఆర్థిక వ్యవస్థ పనితీరును మరింత సమర్థవంతంగా అంచనా వేయవచ్చని శుక్రవారం తెలిపింది. ఇప్పటిదాకా నెలనెలా కీలక రంగాల సూచీ లెక్కింపునకు 8 ఇండస్ట్రీల (ముడి చమురు, చమురు శుద్ధి, సహజ వాయువు, విద్యుత్తు, ఎరువులు, ఉక్కు, బొగ్గు, సిమెంట్) పనితీరునే ప్రాతిపదికగా తీసుకొనేవారు ఇకపై ఇనుప ఖనిజం ఉత్పత్తిని కూడా పరిగణనలోకి తీసుకుంటారని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ తెలిపింది. కొత్త సిరీస్ గణాంకాలు 2022-23 ఆధారంగా ఉంటాయి. 20న 9 కీలక రంగాల ఫలితాలు విడుదల కానున్నాయి.

# సూచీలకు బ్లూచిప్స్ సంస్థల దన్ను.. ఒక్కశాతానికి పైగా లాభపడిన మార్కెట్లు



దేశీయ స్టాక్ మార్కెట్లు కదంతొక్కాయి. బ్లూచిప్ సంస్థల షేర్లకు మదుపర్ల నుంచి లభించిన మద్దతుతో పాటు బ్యాంకింగ్, ఐటీ రంగ షేర్లు దౌడ్‌తీయడంతో ఇరు సూచీలు ఒక్క శాతానికి పైగా లాభపడ్డాయి. ఇంట్రాడేలో వెయ్యి పాయింట్లకు పైగా లాభపడిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు మార్కెట్ ముగిసే సమయానికి 964.58 పాయింట్లు లేదా 1.25 శాతం ఎగబాకి 78,151.45 వద్ద నిలిచింది. మరో సూచీ ఎన్ఎస్ఈ నిఫ్టీ సైతం 261.55 పాయింట్లు లేదా 1.09 శాతం బలపడి 24,334.30 వద్ద స్థిరపడింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి బలోపేతం కావడం, బ్యాంకింగ్, ఐటీ రంగ షేర్లలో కొనుగోళ్లు మదుపర్లలో ఉత్సాహాన్నినింపిందని జియోజిట్ ఇన్వెస్ట్‌మెంట్స్ లిమిటెడ్ రీసర్చ్ హెడ్ వినోద్ నాయర్ తెలిపారు. విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులతో పోలిస్తే దేశీయ మదుపర్లు భారీగా నిధులు కుమ్మరించడం సూచీల ర్యాలీకి కలిసొచ్చిందన్నారు. మొత్తంమీద ఈ వారంలో బీఎస్ఈ సెన్సెక్స్ 582.06 పాయింట్లు, నిఫ్టీ 127.4 పాయింట్లు బలపోతేం అయ్యాయి. నేటి సూచీల్లో టెక్ మహీంద్రా అత్యధికంగా 3.91 శాతం ఎగబాకగా, కొటక్ మహీంద్రా బ్యాంక్, టీసీఎస్, రిలయన్స్ ఇండస్ట్రీస్, యాక్సిస్ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు కూడా నష్టపోయాయి. బీఎస్ఈ స్మాల్‌క్యాప్ ఇండెక్స్, మిడ్‌క్యాప్ ఇండెక్స్‌లు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. రంగాలవారీగా బ్యాంకెక్స్, ఐటీ, ఫోకస్డ్ ఐటీ, ఆర్థిక సేవల రంగ షేర్లు నష్టపోగా..కమోడిటీస్, ఇండస్ట్రియల్స్, టెలికాం, మెటల్ రంగ షేర్లు నష్టపోయాయి. ఇంధన ధరలు భారీగా తగ్గడం కూడా సూచీలకు కిక్కునిచ్చింది. కార్పొరేట్ల ఆశాజనక ఆర్థిక ఫలితాలు, ప్రైవేట్ రంగ బ్యాంకుల షేర్లు కూడా లాభాల్లో ముగియడం కూడా కలిసొచ్చింది.

# టీమిండియాలో సెగ.. రోహిత్‌కు పొగ!

- మాజీ కెప్టెన్‌తో అగార్కర్, గంభీర్‌కు విభేదాలు
- 2027 వన్డే వరల్డ్‌కప్ ప్లాన్స్ నుంచి హిట్‌మ్యాన్ తొలగింపు!
- యంగ్‌స్టర్ యశస్వి జైస్వాల్‌కే మేనేజ్‌మెంట్ మొగ్గు
- లార్డ్స్ వన్డేనే ఆఖరిదా?

**39 ఏండ్ల రోహిత్ 513 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో 20,289 పరుగులు, 50 సాధించి జట్టుపై తనదైన ముద్ర వేశాడు. దీర్ఘకాలంగా ఆటగాడిగా, దేశానికి ఎనలేని సేవ చేసిన రోహిత్ తన కెరీర్ ముగింపుపై సొంతంగా నిర్ణయం తీసుకునే హక్కు అతడికి ఉన్నప్పటికీ, జట్టు ప్రయోజనాల దృష్ట్యా సెలక్టర్లు కూడా కఠిన నిర్ణయాలు తీసుకునేందుకు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో ఆదివారం జరిగే లార్డ్స్ మ్యాచ్ రోహిత్ కెరీర్‌కు విషమ పరీక్షగా మారనుంది.**



భారత క్రికెట్ జట్టులో మరో కలవరం. గతేడాది ఆస్ట్రేలియా గడ్డపై బోర్డర్-గావస్కర్ ట్రోఫీ సమయంలో చూసిన డ్రామాను మించి ఇప్పుడు ఇంగ్లండ్‌లో రచ్చ నడుస్తోంది. తన అద్భుత, అసాధారణ కెరీర్‌లో లోటుగా ఉన్న వన్డే వరల్డ్‌కప్‌ను అందుకొని ఆటను ముగించాలని ఆశిస్తున్న రోహిత్ శర్మకు ఆ చాన్స్ దక్కేలా లేదు. 2027 వన్డే కప్ ప్రణాళికల్లో ఓపెనర్‌గా యశస్వి జైస్వాల్‌ను తెరపైకి తీసుకొచ్చిన చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్, హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్.. హిట్‌మ్యాన్‌ను జట్టు నుంచి తప్పించాలని డిసైడైనట్టు తెలుస్తోంది. ప్రస్తుత ఫామ్, వయసును దీనికి కారణంగా చెబుతూ.. జట్టు నుంచి పొమ్మనకుండానే అతనికి పొగబెడుతున్నారని విమర్శలు వస్తున్నాయి. ప్రస్తుతం వన్డే ఫార్మాట్ మాత్రమే ఆడుతున్న మాజీ కెప్టెన్ రోహిత్, అగార్కర్, గంభీర్ మధ్య పరస్పర నమ్మకం పూర్తిగా లోపించినట్లు తెలుస్తోంది. దాంతో ఆదివారం లార్డ్స్ క్రికెట్ స్టేడియంలో ఇంగ్లండ్‌తో జరగబోయే మూడో వన్డే రోహిత్‌కు చివరి అంతర్జాతీయ మ్యాచ్ కానుందనే ఊహాగానాలు జోరందుకున్నాయి. ఈ సిరీస్ తర్వాత భారత్ స్వదేశంలో సెప్టెంబర్ 27న వెస్టిండీస్‌తో తదుపరి వన్డే ఆడనుంది.

### ముగ్గురి మధ్య ముదిరిన వివాదం

గతంలో ద్రవిడ్ కోచ్‌గా ఉన్నప్పుడు రోహిత్, అగార్కర్ మధ్య సత్సంబంధాలు ఉండేవి. ఈ ముగ్గురి కాంబినేషన్‌లో భారత్ 2023 వన్డే ప్రపంచకప్ ఫైనల్ చేరడమే కాకుండా 2024 టీ20 ప్రపంచకప్ గెలిచింది. కానీ గంభీర్ రాకతో సమీకరణాలు పూర్తిగా మారాయి. నిజానికి ద్రవిడ్ తర్వాత భారత జట్టుకు హెడ్ కోచ్‌గా ఉండమని గంభీర్‌ను మొదట కోరింది రోహితే కావడం గమనార్హం. అప్పుడు 'నువ్వు కెప్టెన్‌గా ఉంటేనే నేను కోచ్‌గా వస్తా' అని రోహిత్‌కు గౌతీ చెప్పాడు. అదే సమయంలో ద్రవిడ్‌తో పోలిస్తే గౌతీ శైలి పూర్తిగా భిన్నంగా ఉంటుందని, తనతో పని చేయడం అంత సులువు కాబోదని రోహిత్‌కు అతని సన్నిహితులు చెప్పారు. వాళ్ల అంచనా నిజం కావడానికి ఎంతో సమయం పట్టలేదు. చాంపియన్స్ ట్రోఫీ గెలిచిన తర్వాత రోహిత్‌ను వన్డే కెప్టెన్సీ నుంచి తొలగించడం అతడిని తీవ్ర నిరాశకు గురిచేసింది. సొంతగడ్డపై టెస్టు సిరీస్‌లో న్యూజిలాండ్ చేతిలో వైట్‌వాష్ (0-3) అయినప్పటి నుంచే రోహిత్, గంభీర్, అగార్కర్ మధ్య విభేదాలు మొదలయ్యాయి. గతేడాది ఆస్ట్రేలియా పర్యటన సమయానికి మరింత ముదిరాయి.

### అప్పుడు టెస్టులకు రిటైర్మెంట్.. ఇప్పుడు వన్డేలకు?

బోర్డర్-గావస్కర్ ట్రోఫీ తర్వాత 2025లో ఇంగ్లండ్ పర్యటనకు టెస్టు టీమ్ ఎంపికలోనూ ఇరువర్గాల మధ్య స్పష్టత లోపించింది. సెలెక్టర్లు టీమ్ నుంచి డ్రాప్ చేస్తామని చెప్పడంతో రోహిత్ టెస్టు క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించే పరిస్థితి వచ్చిందని అతని సన్నిహిత వర్గాలు చెప్పాయి. ప్రస్తుతం ఇంగ్లండ్‌లో ఉన్న సెలెక్టర్లు, బోర్డు పెద్దలు తనతో పంచుకున్న 2027 వరల్డ్ కప్ నిర్ణయాలపై రోహిత్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్టు సమాచారం. టీమ్ మేనేజ్‌మెంట్ వ్యవహారశైలి అతని ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసింది. రెండో వన్డేలో 47 బంతుల్లో కేవలం 26 పరుగులు మాత్రమే చేసి విల్ జాక్స్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. ఎప్పుడూ దూకుడుగా ఆడే రోహిత్.. ఈ మ్యాచ్‌లో రక్షణాత్మక ధోరణిలో, తీవ్ర ఆందోళనతో కనిపించాడు. అయితే భారత బ్యాటింగ్ కోచ్ సితాంశు కోటక్ మాత్రం రోహిత్‌ను సమర్థించాడు. పిచ్‌పై బౌన్స్ సరిగా లేకపోవడం వల్లే రోహిత్ లయ అందుకోలేకపోయాడని, దానిని ఫామ్ కోల్పోవడం అనలేమని అన్నాడు. లార్డ్స్ వన్డేలో అతడు భిన్నంగా ఆడతాడని ధీమా వ్యక్తం చేశాడు.

### గణాంకాలు బాగున్నా.. తగ్గిన దూకుడు

చాంపియన్స్ ట్రోఫీ విజయం తర్వాత రోహిత్ 14 వన్డే ఇన్నింగ్స్‌ల్లో 45.3 సగటు, 92.03 స్ట్రైక్ రేట్‌తో ఒక సెంచరీ, నాలుగు హాఫ్ సెంచరీల సాయంతో 589 పరుగులు చేశాడు. ఈ గణాంకాలు అతడి కెరీర్ సగటు (48.58 సగటు, 92.76 స్ట్రైక్ రేట్)కు దగ్గరగానే ఉన్నప్పటికీ, పరుగులు సాధిస్తున్న తీరు మాత్రం ఆందోళన కలిగిస్తోంది. 2023 వన్డే ప్రపంచకప్‌లో 54.27 సగటు, 125.94 భీకర స్ట్రైక్ రేట్‌తో ఆడి భారత్‌ను ఫైనల్‌కు చేర్చిన రోహిత్ మార్క్ దూకుడు ప్రస్తుత ఆటలో కనిపించడం లేదు. ప్రతి ఇన్నింగ్స్ అతడికి ఒక పరీక్షలా మారడంతో క్రీజులో స్వేచ్ఛగా ఆడలేకపోతున్నాడు. మరోవైపు, జట్టులో స్థానం కోసం యువ ఆటగాళ్ల నుంచి గట్టి పోటీ ఎదురవుతోంది. ఓపెనర్ స్థానం కోసం 24 ఏండ్ల ముంబై యువ సంచలనం యశస్వి జైస్వాల్ వన్డేల్లోనూ తన ముద్ర వేసేందుకు సిద్ధంగా ఉన్నాడు. చివరి మూడు వన్డేల్లోనే జైస్వాల్ రెండు శతకాలు బాదాడు. దక్షిణాఫ్రికాపై సెంచరీ చేసిన రుతురాజ్ కూడా రేసులోకి రావడంతో రోహిత్‌పై ఒత్తిడి పెరిగింది.

# సెమీస్‌కు సింధు

జపాన్ ఓపెన్‌లో తెలుగమ్మాయి పీవీ సింధు సెమీస్‌కు ప్రవేశించింది. మహిళల సింగిల్స్ క్వార్టర్స్ పోరులో భాగంగా శుక్రవారం నొజొమి ఒకుహరతో సింధు తలపడాల్సింది. కానీ, కాలి గాయం కారణంగా జపాన్ ప్లేయర్ వాకోవర్ ఇవ్వడంతో సింధు సెమీస్‌కు అర్హత సాధించింది. కాగా జపాన్ ఓపెన్‌లో సింధుకు ఇదే తొలి సెమీస్. 2023 డెన్మార్క్ ఓపెన్ 750లో లాస్ట్-4కు చేరుకున్న తర్వాత బీడబ్ల్యూఎఫ్ 750 ఈవెంట్‌లో సెమీఫైనల్స్‌కు వెళ్లడం మూడేండ్ల తర్వాత ఆమెకు ఇది మొదటిసారి. సెమీస్‌లో ఆమె.. చైనాకు చెందిన ప్రపంచ నాలుగో ర్యాంకర్ చెన్ యూఫీతో తలపడనుంది.





# మూడో స్థానమెవరిదో?.. కీలక పోరుకు ఫ్రాన్స్, ఇంగ్లండ్ సిద్ధం

- రేపు తెల్లవారుజామున 2.30 గంటలకు యునైట్ 8 స్పోర్ట్స్,జీ5లో లైవ్

సుమారు ఐదు వారాలుగా సాకర్ ప్రపంచాన్ని ఉర్రూతలూగిస్తున్న ఫిఫా వరల్డ్ కప్ చివరి అంకానికి చేరుకుంది. 48 జట్లు తలపడిన ఈ టోర్నీలో స్పెయిన్, అర్జెంటీనా టైటిల్ పోరుకు సిద్ధమవగా అంతకంటే ముందు మూడో స్థానం కోసం ప్రపంచకప్‌లో నిలకడగా రాణించిన ఫ్రాన్స్, ఇంగ్లండ్ అమీతుమీ తేల్చుకోనున్నాయి. ఆదివారం తెల్లవారుజామున మయామి గార్డెన్స్ వేదికగా ఈ రెండు జట్లు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నాయి. గ్రూప్, నాకౌట్ దశల్లో అప్రతిహత విజయాలతో సెమీస్ చేరి వరుసగా మూడోసారి ఫైనల్‌కు వెళ్లాలన్న ఫ్రాన్స్‌కు స్పెయిన్ షాకివ్వగా అదే జోష్‌లో సెమీఫైనల్స్‌కు వచ్చిన ఇంగ్లండ్‌కు అర్జెంటీనా చెక్ పెట్టింది. టైటిల్ ఫేవరెట్లలో ఒకటిగా ఉన్నా సెమీస్ మెట్టుపై తడబడ్డ ఈ జట్లు ఈ పోరులో గెలిచి మూడో స్థానంతో టోర్నీని ముగించాలని ఆశిస్తున్నాయి. ఫ్రాన్స్ సారథి కిలియన్ ఎంబాపె (8 గోల్స్)కు గోల్డెన్ బూట్ రేసులో మెస్సీకి పోటీనివ్వడానికి ఇదే ఆఖరి అవకాశం. అదే జట్టుకు చెందిన మరో స్టార్ ఉస్మాన్ డెంబెలె సైతం ఆరు గోల్స్‌తో జోరుమీదున్నాడు. 14 ఏండ్లుగా ఫ్రాన్స్‌కు చీఫ్ కోచ్‌గా వ్యవహరిస్తున్న దిదియె డిషాంప్ కూడా ఈ మ్యాచ్‌తో ఆ జట్టుకు వీడ్కోలు చెప్పబోతున్న నేపథ్యంలో ఫ్రెంచ్ టీమ్ భారీ విజయంపై కన్నేసింది. మరోవైపు రెండో సెమీస్‌లో గెలుపు అంచుల దాకా వచ్చిన ఇంగ్లండ్.. మెస్సీ సేన ఆఖర్లో చేసిన అద్భుతంతో తమకు ఎదురైన ఓటమిని జీర్ణించుకోలేకపోతున్నది. టోర్నీలో హయ్యెస్ట్ గోల్స్ చేసినవారిలో యువ సంచలనం జూడ్ బెల్లింగ్‌హామ్ (6), కెప్టెన్ హ్యారీ కేన్ (6) సైతం జోరుమీదున్నారు. కప్పు కలను నెరవేర్చుకోలేకపోయినా మూడో స్థానంతో ముగించాలని ఇరుజట్లూ భావిస్తున్న వేళ రెండు టాప్ టీమ్స్ మధ్య మరో రసవత్తర సమరం జరుగనుండటం ఖాయంగా కనిపిస్తున్నది

# ఎల్‌పీఎల్‌లో ఫిక్సింగ్ కలకలం



లంక ప్రీమియర్ లీగ్ (ఎల్‌పీఎల్) ఆరో ఎడిషన్ ఆరంభానికి ముందే ఫిక్సింగ్ కలకలం రేగింది. డిఫెండింగ్ చాంపియన్ జాఫ్నా కింగ్స్ ఫ్రాంచైజీకి సహ యజమానిగా ఉన్న మన్‌జోత్ కర్లా ఫిక్సింగ్‌కు పాల్పడ్డాడనే ఆరోపణలతో అతడిని పోలీసులు అరెస్ట్ చేశారు. కర్లా గతంలో భారత అండర్-19 జట్టుకు ఆడాడు పృథ్వీ షా సారథ్యంలో 2018 అండర్-19 ప్రపంచకప్ ఆడిన జట్టులో అతను కీలక ఆటగాడు. నిరుడు ఈ ఫ్రాంచైజీలో పెట్టుబడులు పెట్టిన మన్‌జోత్.. కొద్దిరోజుల క్రితం ఒక క్రికెటర్‌కు డబ్బులు ఇవ్వజూపాడని లంక ఆటగాళ్లు, జాఫ్నాకే ఆడుతున్న భానుక రాజపక్స, అవిష్క ఫెర్నాండో, దునిత్ వెల్లలాగె ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కర్లాను అదుపులోకి తీసుకున్నారు.




# ఇంగ్లిష్ రాదని ఆటపట్టించేవారు!

తన పాఠశాల రోజుల గురించి కథానాయిక భాగ్యశ్రీ బోర్సే ఆసక్తికరమైన విషయాల్ని పంచుకుంది. ఇంగ్లిష్ రాకపోవడంతో అందరూ తనను ఆటపట్టించేవారని, నాటి అవమానాలను సవాలుగా తీసుకొని చదువుల్లో రాణించానని చెప్పుకొచ్చింది. ఇటీవల ఓ కాలేజీ విద్యార్థులతో జరిపిన ముఖాముఖిలో ఆమె ఈ సంగతుల్ని వెల్లడించింది. 'మహారాష్ట్రలోని ఛత్రపతి శంభాజీ నగర్‌లో నా బాల్యం గడిచింది. అక్కడే మరాఠీ మీడియం స్కూల్‌లో చదువుకున్నా. కొన్నాళ్ల తర్వాత నాన్న ఉద్యోగరీత్యా మా కుటుంబమంతా నైజీరియాకు షిఫ్ట్ అయ్యాం. అక్కడ ఇంగ్లిష్ మీడియం కావడంతో ఇబ్బందులు మొదలయ్యాయి. నాకేమో మరాఠీ, హిందీ తప్ప మరో భాష తెలియదు. ఇంగ్లిష్ రాదని స్కూల్లో అందరూ హేళన చేసేవారు. జోక్స్ వేస్తూ ఆటపట్టించేవారు. అయినా నేను ఏ మాత్రం కుంగిపోలేదు. అవహేళనలను ఛాలెంజ్‌గా స్వీకరించా. కొద్దిరోజుల్లోనే ఇంగ్లిష్‌పై పట్టుసాధించాను. ఆ తర్వాత కొన్నాళ్లకు ఇంగ్లిష్‌లో అనర్గళంగా ప్రసంగించే స్థాయికి చేరుకున్నా. పాజిటివ్ మైండ్‌సెట్‌తో ఉంటే ఎలాంటి సవాళ్లనైనా అధిగమించవొచ్చని నా స్కూల్ డేస్‌లోనే అర్థమైంది' అని చెప్పింది భాగ్యశ్రీ బోర్సే.

# ఓ సుకుమారి బ్యూటీ ఐశ్వర్య రాజేష్ లేటెస్ట్ స్టిల్స్





# జిమ్‌లో సిల్క్ స్మిత వర్కవుట్స్.. నెట్టింట హల్‌చల్ చేస్తున్న వీడియో..!

దివంగత నటి సిల్క్ స్మితను పోలిన ఓ యువతి వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. జిమ్‌లో వర్కౌట్ చేస్తుండగా చిత్రీకరించిన ఈ వీడియోను చూసిన నెటిజన్లు ఆమె రూపం, హావభావాలు సిల్క్ స్మితను గుర్తు చేస్తున్నాయని కామెంట్లు చేస్తున్నారు. ముఖ్యంగా ఆమె ముఖ కవళికలు, కళ్ల తీరు ప్రముఖ నటి పోలికలను తలపిస్తున్నాయని అభిప్రాయపడుతున్నారు. దీంతో ఈ వీడియో నెట్టింట విస్తృతంగా చర్చనీయాంశమైంది జిమ్‌లో సిల్క్ స్మిత వర్కవుట్స్.. నెట్టింట హల్‌చల్ చేస్తున్న వీడియో..! సినీ ఇండస్ట్రీని ఓ ఊపు ఊపేసిన నటి సిల్క్ స్మిత.. ఐటమ్ సాంగ్స్‌కు కేరాఫ్ ?అడ్రస్. తన నటనతో అప్పట్లో కుర్రాళ్లకు సిల్క్ నిద్రపట్టకుండా చేసిందంటే అతిశయోక్తి కాదు. 1980లలో ట్రెండ్‌గా మారిన క్లబ్ డ్యాన్స్ పేరు తెచ్చుకున్న సిల్క్ తెరపై కనిపిస్తే చాలు ఈలల మోత మోగిపోయేది. మగవాళ్లే కాదు ఆడవాళ్లు కూడా మెచ్చిన అందం, నటన, డాన్స్ మాత్రం సిల్క్ స్మిత సొంతం. కుర్రకారు గుండెలను కొల్లగొట్టిన నటిగా గుర్తింపు పొందిన సిల్క్ స్మిత అసలు పేరు విజయ లక్ష్మి. చిన్న, పెద్ద పాత్రలని పట్టింపులేకుండానే సినీ రంగంలో అడుగుపెట్టిన సిల్క్.. అనతి కాలంలోనే ఐటెం సాంగ్స్‌కి కేరాఫ్ అడ్రస్‌గా మారింది.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020